వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 21 డిసెంబర్ 2023

## నారా లోకేష్ యువగళం విజయవంతం..

కడప వైద్యవిభాగం, డిసెంబరు 20, ప్రభాతవార్త



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర బుధవారం దిగ్విజ యంగా ముగిసిన శుభ సందర్భంగా కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి తెదేపా నేతలు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం స్వీట్లు పంచుకొని టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధి కార ప్రతినిధి ఆమూరి బాలదాసు, 12వ డివిజన్ సీనియర్ నాయకులు మజ్జారి జయరాం, 13వ డివిజన్ ఇన్‌ఛార్జి బోగిరెడ్డి ఓబుల్‌రెడ్డి, మాజీ వార్డు మెంబరు జయరాంరెడ్డి, తెలుగు యువత నగర ప్రధాన కార్యదర్శి హరినాథ్‌రెడ్డి, మాజీ ఎంపిటీసీ కుమారుడు మురళీ మోహన్, స్టేట్ మైనార్టీ కార్యదర్శి నజీర్, 47వ డివిజన్ సీనియర్ నాయకులు వీరభద్రయ్య, కడప జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి, 39వ డివిజన్ సీనియర్ నాయకులు ఇలియాజ్, గౌస్‌పీర్, చాన్‌బాషా, చిప్పగిరి మీనాక్షి, నిర్మల, అమరావతి పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు సంసిద్ధం చేయండి

### అధికారులను ఆదేశించిన కలెక్టర్ విజయ్‌రామరాజు

బద్వేలు డిసెంబర్ 20, ప్రభాతవార్త



ఈ నెల 23, 24, 25వ తేదీల్లో జిల్లాలో పర్యటించనున్న ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలకు సంబంధించి ఎన్ని ఏర్పాట్లను సంసిద్ధం విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు. బుధవారం కడప విమానాశ్రయం, బద్వే లు సమీపంలోని గోపవరం వద్ద సెంచరీ ప్లై ఇండస్ట్రీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలీ ప్యాడ్, ముఖ్య మంత్రి ప్రారంభించనున్న.. ఎం.బి.ఎఫ్., హెచ్.డి.ఎఫ్ ప్లాంట్ లను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, ఎమ్మెల్యే డా.డి.సుధా, జేసీ గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, ఆర్డీవో వెంకట రమణ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులు, సెంచరీ ప్లై పరిశ్రమ యాజమాన్య సిబ్బంది పలు సూచనలు జారీ చేశారు. అనంతరం ఏఎస్ఎల్ నిర్వహణలో భాగంగా సింహాద్రిపురం బయలుదేరి వెళ్లారు.

# ఆడుదాం ఆంధ్ర విజయవంతం చేయండి

### కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి



కడప డిసెంబర్ 20 ప్రభాతవార్త

"ఆడుదాం ఆంధ్ర" క్రీడోత్సవాలను జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో విజయవంతం చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తన క్యాంపు కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ ల తో "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమంపై వీడియో కాన్ఫెరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఈ సంధర్భంగా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫెరెన్స్ హాల్ నుండి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రత్యూష, జడ్పి సి ఇ ఓ సుధాకర్ రెడ్డి, డిఎస్డీఓ జగన్నాథ రెడ్డిలు పాల్గొని ముఖ్యమంత్రి వారి సూచనలు, ఆదేశాలను అమలుచేస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లా డుతూ ..జిల్లాలో అన్ని నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయిల్లో "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదించారు. అలాగే సంబంధిత అధికారులుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుండి.. రాష్ట్ర స్థాయి వరకు.. వివిధ దశల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తోందని15 ఏళ్లు పైబడిన అన్ని వయసుల వారిని క్రీడలలో భాగస్వామ్యం చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుండి.. రాష్ట్ర స్థాయి వరకు.. వివిధ దశల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తోందని అందులో భాగంగా పురుషులు, మహిళల కోసం 5 విభాగాల్లో వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. క్రీడలను ప్రోత్సహించడం కోసం క్రీడలను నిర్వహించడాం జరుగుతోందని అన్నారు. జిల్లాకు వచ్చిన ఆట వస్తువులు నాణ్యతగా, సరిగా ఉన్నవి లేనివి ముందుగానే సరిచూసుకోవాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్ లో అధికారులు, క్రీడా కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# విదేశీ విద్యాదీవెన పేద విద్యార్థులకు వరం

### డిఆర్ఓ గంగాధర్ గౌడ్

**రెండో విడత మొత్తాన్ని బటన్ నొక్కి విద్యార్థుల ఖాతాల్లో జమ చేసిన ముఖ్యమంత్రి**

**జిల్లాలో అర్హత పొందిన 10మంది విద్యార్థులకు రూ. 1.03 కోట్లు విడుదల**

కడప డిసెంబర్ 20 ప్రభాతవార్త



"జగనన్న విదేశీ విద్యా దీవెన" పథకం .. పేద విద్యార్థులకు వరం లాంటిదని డిఆర్ఓ గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్సు ద్వారా.. "జగనన్న విదేశీ విద్యా దీవెన" రెండవ విడత లబ్ది మొత్తాన్ని విద్యార్థుల ఖాతాల్లో జమచేయడం జరిగింది. ఈ కార్యక్రమా నికి స్థానిక కాలెక్టరేట్ విసి హాలు నుండి.. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి హాజరు కాగా ఆయనతో పాటు డిఆర్ఓ గంగాధర్ గౌడ్,డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష,బీసీ కార్పొరేషన్ ఈడీ బ్రహ్మయ్య, సోషల్ వెల్ఫేర్ జేడి సరస్వతి హాజరయ్యారు. ముఖ్యమంత్రి విసి ముగిసిన అనం తరం.. జిల్లాకు సంబంధించి అర్హులైన 10 మంది విద్యార్థులకు మూడవ విడతగా మంజూరైన "జగనన్న విదేశీ విద్యా దీవెన" లబ్ది మొత్తం రూ.10379140 ల మెగా చెక్కును.. విద్యార్థులు, వారి తల్లులకు.. గౌరవ అతిథుల చేతుల మీదుగా అందజేశారు. విసి అనంతరం డిఆర్ఓ గంగాధర్ గౌడ్ మాట్లా డుతూ... జగనన్న విదేశీ విద్యా పథకం ద్వారా.. పూర్తి స్థాయి ఫీజు రీయిం బర్సు మెంటు సదుపాయాన్ని.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేయడం రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు.విదేశీ విద్యా పథకం.. విదేశాల్లో పిజి స్థాయి ఉన్నత విద్యను అభ్యసించేందుకు పేద విద్యార్థులకు ముఖ్యమంత్రి అందిస్తున్న సువర్ణావకాశం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న జగనన్న విదేశీ విద్య దీవెన సాయం అందుకుని.. చదువుపై ఏకాగ్రతతో.. భవిష్య లక్ష్యం పైపు అడుగులేయాని ఆయన అన్నారు. ప్రభు త్వ నిబం ధనల ప్రకారం జిల్లాకు చెందిన విద్యార్థులు వారికి ఇష్టమైన యూనివర్సిటీల్లో అడ్మిషన్ పొంది ఉండాలని తల్లిదండ్రుల ఆదాయం ఏడాదికి రూ. 8 లక్షల లోపు కలిగిన విద్యార్థులు జగనన్న విదేశీ విద్యాదీవెనకు దరఖాస్తు చేసుకో వాలని.. అలా వచ్చిన దరఖాస్తులను విజయవాడలో అత్యున్నత అధికారు లతో కూడిన కమిటీ సభ్యులు పరిశీలిస్తారన్నారు."జగనన్న విదేశీ విద్యా దీవెన" లబ్ది పొందడంలో ఏవైనా సమస్యలు, అభ్యం తరాలు ఎదురయితే... సంబందిత సంక్షేమ శాఖల జిల్లా అధికారికి గానీ, లేదా రాష్ట్ర ప్రభుత్వ కాల్ సెంటర్ నెంబర్ 1902 కు కాల్ చేయవచ్చన్నారు. జగనన్న సివిల్ సర్వీస్ ప్రోత్సాహాల మొదటి విడత కింద యూపీఎస్సీ నిర్వహించిన సివిల్స్ ఎగ్జామ్ లో ప్రిలిమ్స్ క్లియర్ అయ్యి మెయిన్స్ ప్రిపేర్ అవుతున్న ఏడు మందికి లక్ష రూపాయలు చొప్పున రూ 7 లక్షలు విడుదల చేశారు.ఇందులో ఈబీసీకి వర్గానికి చెందిన నలుగురు, కాపు-2, బిసి -01 ఉన్నారు.అలాగే మెయిన్స్ క్లియర్ అయ్యి ఇంటర్వ్యూకి ప్రిపేర్ అవుతున్న ఇద్దరికీ రూ 50 వేలుచొప్పున ఒక లక్ష రూపాయలు విడుదల చేశారు.మొత్తం ఈ పథకం కింద ఎనిమిది లక్షలు విడుదలయ్యాయన్నారు. ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ... ద్వారంగానికి సమున్నత స్థానాన్ని, ప్రధా న్యతనిచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి.. పేద విద్యార్థుల సంక్షేమానికి విప్లవాత్మమైన మార్పులను చేపట్టారన్నారు. అందులో భాగం గానే ప్రభుత్వం "జగనన్న విదేశీ విద్యాదీవెన" పథకాన్ని ప్రారంభించి... విదేశాల్లో ఉన్నత విద్య అవ కాశం కల్పించిందన్నారు. ప్రతిభావంతులైన పేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, కాపు విద్యార్థులకు వైద్య విద్యతో పాటు ఎంఎస్సీ, ఎంటెక్ తదితర ఉన్నత విద్యను అభ్యసించడానికి అవకాశం ప్రభు త్వం కల్పించిందన్నారు. ఈ విద్యను అభ్యసించేందుకు గాను ప్రపంచంలో గుర్తింపు పొందిన ప్రముఖ మైన యూనివర్సిటీల్లో రాష్ట్ర విద్యార్థు లకు అవకాశం కల్పించడం సువర్ణ అవకాశమని అన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడి సరస్వతీ, బీసీ కార్పొరేషన్ ఈడి, బీసీ సంక్షేమ శాఖాధికారి డా. వి.బ్రహ్మా య్య, ఏపీ హెచ్ డిసి చైర్ పర్సన్ విజయ లక్ష్మి, ఏపీ సీఈవో సుధాకర్ రెడ్డి, డిఎస్‌డిఓ జగన్నాథ రెడ్డి,అడ్మిషన్ పొందిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

# పొలాల్లో చిరుత పులి సంచారం

### భయంతో వణుకుతున్న రైతులు, ప్రజలు



పొలంలో పులి అడుగులజాడ



పొలాల్లో సంచరిస్తున్న చిరుతపులి

రాజంపేట,డిసెంబర్ 20,ప్రభాతవార్త

పల్లె ప్రాంతాల్లోని పొలాల్లో చిరుత పులి సంచరిస్తుంది.అటవీ శాఖల అధికారుల అలసత్వమో లేక వాటిని కాపాడేందుకు విఫలయత్నమో తెలియదు కానీ అడువుల్లో ఉండాల్సిన క్రూర మృగాలు ఊర్లలో,పంట పొలాల్లో సంచరిస్తు న్నాయి. ఈ సంఘటన మంగళవారం రాత్రి రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఓబులవారి పల్లి మండలంలో లింగంరెడ్డిపల్లి పంట పొలాల్లో గాల శంకర్ రెడ్డి లనే రైతు పొలమును దున్నిపిస్తుండగా పొలంలో నుంచి అడ్డంగా చిరుతపులి పరుగులు తీసింది.దీంతో ఆ రైతు,పొలాన్ని దున్నే ట్రాక్టర్ డ్రైవరు తీవ్ర భయాం దోళనకు గురై ప్రాణాలను అరచేత పట్టుకొని పరుగులు తీసినట్లు తెలిసింది. ఈ విషయం సమీపంలోని గ్రామాల ప్రజలు మండళవారం రాత్రి నుంచి పొలాల్లో చిరుతపులి తిరిగిందని తెలియడంతో ఏ సమయంలో ఊర్లపై పడుతుం దోనని వణికి పోతున్నారు.వీరి పరిస్థితి ఇలా ఉంటే నిత్యం ఉదయం నుంచి రాత్రి వరకు పొలాల్లో వ్యవసాయం పనులు చేసుకునే రైతులు, అక్కడే తోటల వద్ద కాపలా కాసే కాపలాదారులు తీవ్ర భయాందోళనకు గురైనట్లు తెలుస్తుంది.చిరుత పులి సంచా రులు ఇప్పటికే రైల్వేకోడూరు ,ఓబులవారిపల్లె, పుల్లంపేట ప్రాంతాల్లో అడప దడపా సంచరించడం రూడా జరిగింది. గతంలో ఏనుగులు పంట పొలాలపై పడి పంటలను ధ్వంసం చేయడం, గ్రామాల్లోకి పరుగులు తీసి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం పలు దఫాలుగా జరిగింది. అయతే ఇటీవల కొంతకాలంగా అడవిలో నివసించే జంతు వులు, జింకలు, దుప్పులు, కూడా అడవి నుంచి గ్రామా ల్లోకి సంచరించి సునకాల చేతిలో ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయి.అయితే ప్రస్తుత పరిస్థితుల్లో అడివిలో వేటాడు తున్న పులులు ఊర్లల్లో తిరిగి ఊరి జనాలను భయభ్రాంతులతో ఉక్కిరి బిక్కిరి చేసు న్నట్లు తెలుస్తుంది. అటవీ ప్రాంతంలో నివసించాల్సిన వన్య మృగాలు క్రూర జంతవులు ఆ ప్రాంతాలలో సరైన నీటి వసతి లేకపోవడం అడవి నుంచి ఊర్లలోకి ప్రవేశించడంతో ఇవి అగవి నుంచి ఊర్లలోకి దిగేందుకు గతంలో ఏర్పాటు చేసిన ట్రెంచీలు బూడిపోవడంతో ఇవి అడవి నుంచి ఊర్లలోకి ప్రవేశించేందుకు మంచి రహవారులు ఏర్పడినట్లు తెలుస్తుంది. ప్రభు త్వాలు అటవీ శాఖలో వన్నె మృగాలును క్రూర జంతువులను కాపాడేందుకు ప్రతి ఏటా కొట్లాది రూపాయల ఖర్చులు చేసి ఏర్పాటు చేయడం, వాటికి నీటి వసతులు కల్పించడం వన సంరక్షన సమితుల ద్వారా ఎన్నో పనులు చేసి అడవి అభివృద్ధికి వన్యమృగాల సంరక్షణ ఖర్చు చేసిన దాఖాలాలు ఉన్నాయి. అయాతే ప్రతి ఏటా పెట్టిన వందల కోట్ల రూపాయలు అడవిలో కాచిన వెన్నెలై పోయినట్లు తెలు స్తుం ది. కనీసం అడవి నుంచి వాటిని ఊర్లలోకి దాటు కోకుండా అరికట్టలేని పరిస్థితికి అటవీ శాఖల అధికారులు వచ్చరంటే వారి నిర్లక్ష్యం ఎలా ఉందో నిధుల దుర్వి నియోగం ఎంతో అన్నది చెప్పకనే తెలుస్తున్నది. వన్య, క్రూర మృగాల సంచారం వలన కొన్నిచోట్ల వన్యమృగాలకే ప్రాణము ముప్పు కలిగి మృతి చెందిన దాఖలు ఎన్నో ఉన్నాయి. జాగ్రత్త పడాల్సిన అటవీ శాఖ అధికారులు పల్లెల్లో ఉన్న ప్రజలు చెప్పేవరకు వాటి గురించి పట్టించుకోకపోవడం కాకుం డా నలుగురు చూసేందుకు సమాచారం తెలిసిన వెంటనే ఊర్లో చుట్టూ పరుగులు తీసి వారి నిర్లక్ష్యపు విధు లకు నాంది పలుకుతున్నారని చెప్పవచ్చు. ఈ విషయమై అడవి శాఖ అధికారు లను వివరణ అందుబాటులో లేరు.

# ప్రజలు గర్వపడేలా అభివృద్ధి చేసి చూపుతున్నా

### – రామాపురం మండలం వైసీపీ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రామాపురం, డిసెంబరు 20, ప్రభాతవార్త:

ప్రజలందరూ గర్వపడేలా రాయచోటి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తున్నానని వైఎస్ఆర్ సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మె ల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం రామాపురం మండలం ఎర్రమరెడ్డిగారి పల్లెలో జరిగిన వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకుల సమావేశంలో మాజీ ఎమ్మె ల్యే మోహన్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి శ్రీకాత్‌రెడ్డి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ మహా నేత వైఎస్ఆర్ మరణించిన సమయంలో వైఎస్ జగన్‌కు అందరూ తోడుగా నిలబడ్డారన్నారు. 1981 నుంచి తమ కుటుంబాన్ని నియోజకవర్గ ప్రజలు ఆదరి స్తున్నారన్నారు. 2009 నుంచి తన రాజకీయ ప్రస్థానం మొదలైందన్నారు. ఇయోజకవర్గంలోని ప్రతి చెరువును కృష్ణా జలాలతో నింపాలన్నదే తన కల అని అన్నారు. చక్రాయపేట కాలేటి వాగు పథకం పనులు జరుగుతున్నాయన్నారు. వెలిగల్లు కాలువలకు మరమ్మతులు చేయించి గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం మండలంలోని పలు చెరువులను సాగునీటితో నింపా మన్నారు. 400 క్యూసెక్కుల సామర్థ్యం గల కాలేటి వాగు పథకం ద్వారా రానున్న ప్రభుత్వంలో అతి కొద్ది రోజుల్లోనే అన్ని చెరువులను పూర్తిగా సాగునీరుతో నింపుతామన్నారు. చరిత్రలో గుర్తుండిపోయే విధంగా పట్టణంలో శాశ్వత అభివృద్ధి పనులకు భూ కేటాయిం పులు చేపట్టామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి గుర్తు చేశారు. సీఎం జగన్, ఎంపీ మిథున్‌రెడ్డిల సహకారంతో గత పాలకుల నిర్లక్ష్యంగాను, దాదాపు 150 సంవత్స రాలు పాలించిన బ్రిటీష్ వారు కూడా ప్రతి పట్టణానికి ఏదో ఒక్కటి చేశారు. కానీ రాయచోటి మాత్రం ఏమీ చేయలేదన్నారు. త్వరలో ప్రభుత్వ అను మతి వస్తుం దని సిబ్యాల వద్ద వెయ్యి ఎకరాల భూమి కేటాయింపు జరుగు తుందన్నారు. ఇంటి గ్రేటెడ్ కలెక్టరేట్‌కు 90 ఎకరాలు, పీజీ సెంటరు యూనివర్శిటీ కోసం, కేంద్రీయ విద్యాలయం, నగర వనం కోసం, కలెక్టర్ బంగ్లా తదితర కార్యా లయా లు, విద్యా లయాలకు వందల ఎకరాలు కేటాయించడం జరుగుతుందన్నారు. జనవరి 1 నుంచి పింఛన్లు రూ.3వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. నియో జక వర్గంలో 43వేలకు పైగా పెన్షన్లు పంపిణీ అవుతున్నాయని నెలకు రూ.12 కోట్లను రాయచోటి నియోజకవర్గంలోనే పెన్షనర్ల కోసం ప్రభుత్వం వ్యయం చేస్తోంద న్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం జగన్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోం దని ఆయన్ను తిరిగి ఆశీర్వదించాలని తెలిపారు. ఈనెల 28న రాయచోటిలో జరగ నున్న బీసా సాధికార బస్ యాత్రను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని శ్రీకాంత్‌రెడ్డి కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు జనార్ధనరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకటరమణ, మాజీ రెస్కో, ఛైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మన్ కర్ణపు విశ్వనాథరెడ్డి, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

### అన్నమయ్య జిల్లాకే తలమానికంగా

# జిల్లా స్థాయి క్రికెట్ స్టేడియం

**ఎమ్మెల్యే కృషితో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్న స్టేడియం**

**ఈనెల 21న సీఎం జగన్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే, కలెక్టర్ల చేతుల మీదుగా ప్రారంభం**

రాయచోటి రూరల్, డిసెంబరు 20, ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా కేంద్రం పరిధిలో అధునాతన వసతులతో నిర్మించిన క్రికెట్ స్టేడియం జిల్లాకే తలమానికంగా నిలవనుంది. అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో నిర్మించిన ఈ స్టేడియంలో రంజీ స్థాయి క్రికెట్ పోటీల నిర్వహణకు అనువుగా, ఇతర క్రీడల నిర్వహణకు వీలు కలిగేలా స్టేడియాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణ సమీపంలోని నక్కలవాండ్లపల్లె సమీపంలో నిర్మించిన క్రికెట్ స్టేడియం అన్ని హంగులతో నిర్మాణ పనులు పూర్తి చేసుకొని ఈ నెల 21న సీఎం జగన్ జన్మదినం సందర్భంగా గురువారం ప్రారంభానికి సిద్ధ మైంది. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ గిరీషల చేతుల మీదుగా ప్రారం భం కానుంది. అంతర్జాతీయ స్థాయిలో పిచ్‌ను కూడా ఏర్పాటు చేశారు. 29 ఎకరా లను స్టేడియానికి కేటాయించారు. ప్రస్తుతం ఏడు ఎకరాల భూమిని స్టేడి యం కోసం అభివృద్ధి చేశారు. ప్లే గ్రౌండ్, ప్రహరీగోడ, అథ్లెటిక్ ట్రాక్, పెవిలి యన్ బిల్డింగ్, గ్యాలరీ, రహదారుల నిర్మాణం నులను పూర్తి చేశారు. ఈ క్రీడా మైదానంలో వాకింగ్ ట్రాక్, షటిల్, వాలీబాల్, టెన్నిస్, బాస్కెట్ బాల్ కోర్టు లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. స్టేడియంలో ఫ్లడ్ లైట్లు ఏర్పాటుకు మిగిలిన అభివృద్ధి పనుల పరిశీలన నిమిత్తం బీసీసీఐ నుంచి గోపినాథ్‌రెడ్డి కూడా రాను న్నారు. ఎమ్మెల్యే కృషితో ఈ ప్రాంతం స్పోర్ట్స్ విలేజ్‌గా రూపుదిద్దుకొని జిల్లా స్టేడియంగా అభివృద్ధి కానుంది. స్టేడియం వద్దకు వెళ్లే డబుల్ రోడ్డు పనులు పదిహేను రోజుల్లో పూర్తి కానున్నాయి రూ.70లక్షలతో చేపట్టిన వాకింగ్ ట్రాక్, గ్యాలరీ పనులు ఇరవై రోజుల్లో పూర్తి కానున్నాయి. నాలుగైదు రోజుల్లో స్టేడియం నందు మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి.

# ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

### – కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్

కడప వైద్యవిభాగం, డిసెంబరు 20, ప్రభాతవార్త



కడప నగరంలోని పాస్టర్లు, క్రైస్తవ విశ్వాసుల మధ్య జిల్లా పరిషత్ భవనంలో మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరి గాయి. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైటి క్రిస్మస్ ప్రోగ్రాంలో నగర కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్‌చంద్, డీఆర్ఓ గంగాధర్‌గౌడ్, ఆర్డీవో మధు సూదన్, క్రిస్టియన్ మైనార్టీ అధికారులు షేక్ ఇమ్రాన్, సీనియర్ అసిస్టెంట్ సి.హెచ్.దేవిడ్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రిస్మస్ కేక్ కట్ చేసి ప్రార్థనల ద్వారా ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడుతూ క్రీస్తు జన్మదినాన్ని మీ మధ్య జరుపుకోవడం మాకు గొప్ప భాగ్యమని ప్రభుత్వ పాలనలో మీ ప్రోత్సా హం, మీ ప్రార్థనల వల్ల ప్రజలు క్షేమంగా ఉన్నారని మేము కూడా మైనార్టీలో ప్రజలకు మంచి సేవలు అందించే భాగ్యం దేవుడు అనుగ్రహించాడని తెలిపారు. అనంతరం పాస్టర్ మహేష్ రూపొందిం చిన మానవుని సమస్యకు దేవుని జవాబు అనే కరపత్రాలను అధికారులు విడుదల చేశారు. ఎజికేల్, కృపా కాలనీకి చెందిన న్యూనేటీవ్ కృపా మినిస్ట్రీస్ పాస్టర్ మహేష్, పాస్టర్ ఫెడరేషన్ మల్లెం విజయ భాస్కర్, దేవిడ్ రాజు, జాన్ పాల్గొని వాక్యసందేశం అందించారు. క్రిస్మస్ తాత దుస్తులతో అగస్టీన్, శాంతిరాజు, దేవదూత వస్త్రాలతో రోజా ధరించి అందరికీ స్వీట్లు పంచుతూ అబ్బురపరిచారు. జిల్లాలోని క్రైస్తవ విశ్వాసులు అనేక మంది పాస్టర్లు, భక్తులు పాల్గొన్నారు.

# ఆటో బోల్తా 10మందికి గాయాలు

బద్వేలు డిసెంబర్ 20, ప్రభాతవార్త



అట్లూరు మండలం ఎస్ వెంకటాపురం వద్ద కల్వర్టులోకి అదుపుతప్పి పడిన ఆటోబోల్తా పడడంతో అందులో ప్రయాణిస్తున్న పదిమంది వ్యవసాయ కూలీల కు గాయాలు క్షతగాత్రులను ప్రత్యేక వాహనంలో కడప రూమ్స్ తరలింపు. గోపవరం మండలంలోనిలోని శీలం వరిపల్లె వ్యవసాయ కూలీ పనులకు వెళుతుండగా ప్రమాదానికి గురైన ఆటో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు గాయపడిన కూలీలను బద్వేలు, అట్లూరు, సిద్ధవటం 108 వాహనం ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు. సంఘటనపై పూర్తి వివరాలు సేకరించేందుకు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కులాల కార్పొరేషన్లలో అన్యాయం ....2లో

జిల్లా స్థాయికి ఎంపికైన సైన్స్ ప్రాజెక్టులు ... 4లో

## విద్యుత్ వినియోగదారుల కోసం ప్రత్యేక అదాలత్

మైదుకూరు డిసెంబరు 20, ప్రభాత వార్త



విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం మైదుకూరు డివిజన్ నందు ప్రత్యేక విధ్యుత్ అదాలత్ బుధవారం మైదు కూరు ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు వారి కార్యాలయంలో నిర్వహించ బడిన దని ఎగ్జిక్యుటివ్ ఇంజనీరు వెంకట రామిరెడ్డి తెలిపారు, ఈ విధ్యుత్ అదాలత్‌కు మైదుకూరు డివిజన్ నుండి ప్రజలు పాల్గోనడం జరిగింది, ఈ అదాలత్‌లో విధ్యుత్ వినియోగ దారు లు రాతపూర్వ కంగా తమసమస్యలను తెలిపారు, మైదుకూరు, ఖాజీపేట నుండి వినియోగదారులు లైన్ షిఫ్టింగ్ కోరకు, బ్రహ్మం గారిమఠం నుండి అగ్రికల్చర్ సర్వీసు కోరకు సమస్యలను నమోదు చేయడం జరిగింది, పై సమస్యలకు విధ్యుత్ అధికారులు స్పందించి సంబందిత అసిస్టెంటు ఇంజనీరు వారికి సమస్య గురించి లిఖిత పూర్వకంగా పంపాలనిఆధేశించారు, ఈ కార్యక్రమంలో విధ్యుత్ వినియోగ దారులు వారి యొక్క సమస్య పరిష్కారం కానీ యెడల రాత పూర్వక పిర్యాదు ద్వార తెలియపరిచి వారి సమస్యలను పరిష్కరించుకోవలసినదిగా కోరారు, చైర్ పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి మాట్లాడుతూ వినియోగదారులు విధ్మత్ సమస్య పరిష్కారం కాకపోతే లిఖిత పూర్వకంగా లేదా ఆన్‌లైన్ ద్వార వారి సమస్యను నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి, ఆర్థిక సభ్యులు కె.రామమోహన్ రావు, స్వతంత్ర సభ్యులు జి.ఈశ్వరమ్మ పాల్గోన్నారు.

## సుబ్బారావుకు పదోన్నతి

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 20 ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గంలో బిజెపి నందు సీనియర్‌గా పని చేస్తున్న వాకచర్ల సుబ్బారావుకు గుంతకల్ డివిజన్ దక్షిణమధ్య రైల్వే కోడూరు స్టేషన్ కౌన్సి లేట్ మెంబరుగా ఎంపికైనట్లు సుబ్బారావు తెలిపారు. స్థానిక రైల్వేస్టేషన్ ఉద్యోగి బాలాజి నాగరాజుకు తన నియామక పత్రాన్ని అందజేసినట్లు సుబ్బారావు పేర్కొన్నారు. శక్తివంచన లేకుండా బిజెపికి సేవలు అందిస్తానని సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు.

## వైసిపి ప్రభుత్వం మేలు చేసి ఉంటేనే సీఎంగా జగన్‌ను ఆశీర్వదించండి

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి



ప్రొద్దుటూరు డిసెంబర్ 20, ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ప్రజల కు మేలు జరిగి ఉంటేనే రాబోయే ఎన్నికలలో తిరిగి సీఎంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక మూడవ వార్డులో సీఎం జగన్, ఎమ్మెల్యే రాచమల్లు పుట్టినరోజు సంధర్బంగా ఏపీపీఎస్సీ మాజీ కమిటీ సభ్యులు నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో సంక్షేమ సేవకులకు నగదు ప్రోత్స హం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ లకు మేలు చేసి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందో ఆ పార్టీకి ఓటు వేసి గెలిపిం చాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడం లో వాలంటీర్ల పాత్ర ప్రధానమని వారికి నగదు ప్రోత్సాహం అందిస్తున్న నిమ్మ కాయల సుధాకర్‌రెడ్డిని ఆయన అభినందించారు. నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి మాట్లా డుతూ మానవతా హృదయంతో ఎంతోమందికి సేవలందిస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి సేవలు మరువలేనివని అన్నారు. రాష్ట్రాన్ని అభి వృద్ధి చేయడంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ప్రొద్దుటూరు నియోజిక వర్గం అభి వృద్ధి చేయడంలో ఎమ్మెల్యే రాచమల్లు అన్నారు. ఈ సంధర్భంగా వారికి తన ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సి పల్ ఛైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసిం హారెడ్డి, కాకర్ల నాగేశారెడ్డి, సొరిసుభాష్‌రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు మహ బుబ్‌బాష వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి వర్కర్లను వేధించడం తగదు

### రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్‌రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త

అంగన్వాడీ వర్కర్లు చాలా రోజుల నుంచి ధర్నాలు చేస్తూ ఉన్నారని, తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్ మోహ న్ రెడ్డి హామీ గురించి అంగన్వాడి టీచర్లు, వర్కర్లు ధర్నాలు చేస్తుంటే కొందరు మంత్రులు అవహేళన చేస్తూ ఉన్నారని, మంత్రి బుగ్గన పేరంటానికి వచ్చారా అని మాట్లాడుతూ ఉన్నారని, ఒక వైసీపీ ఎమ్మెల్యే మదం ఎక్కి వచ్చారా అని మాట్లాడాడని, అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు బానిసలుగా ప్రభుత్వానికి పని చేస్తూ ఉన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వైసీపీ నాయకులు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీ టీచర్లకు, వర్కర్లకు తగిన న్యాయం చేస్తామని చెప్పి ఇప్పటి వరకు న్యాయం చేయలేదని, మాట్లాడితే ప్రభుత్వం వైసీపీ నాయకులు తగిన మూల్యం చెల్లించు కోక తప్పదని రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ములపాకు ప్రతాప్‌రెడ్డి, రాయలసీమ విధ్యార్ధి సమితి జిల్లా అధ్యక్షుడు శ్రీహరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాయలసీమ సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఈ సంధర్భంగా తెలియజేశారు.

## బీఈడీ కళాశాల గుర్తింపును రద్దు చేయాలి

### - కన్నెలూరు శంకర్ డిమాండ్




కడప ఎడ్యుకేషన్, డిసెంబరు 20, ప్రభాతవార్త

చింతకొమ్మదిన్నె మండలంలోని బుగ్గలేటిపల్లెలో ఉన్న భారత్ బీఈ డీ కళాశాల గుర్తింపును రద్దు చేయా లని రాయలసీమ విద్యార్థి యువ జన సంఘం రాష్ట్ర కార్యదర్శి కన్నె లూరు శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కళాశాలలో కనీస వసతులు లేవని ఫ్యాకల్టీలు ఏర్పాటు చేయకుండా, ల్యాబ్ సౌక ర్యం లేకుండా కేవలం రిసార్ట్స్‌లో మాత్రమే ఫ్యాకల్టీలున్నట్లు చూపిస్తూ యూని వర్సిటీ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న కళాశాల గుర్తింపును తక్ష ణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే వైవీయూ వీసీ చింత సుధా కర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఎస్‌వైఎఫ్ జిల్లా కార్యదర్శి ఒరుగంటి నాగేంద్రబాబు, జిల్లా నాయకులు వెంకటేష్, వంశీ పాల్గొన్నారు.

## పసుపు సాగులో యాజమాన్య పద్దతులపై సదస్సు



మైదుకూరు రూరల్, డిసెంబర్ 20, ప్రభాత వార్త

ఈ నెల 19,20, రెండు రోజులు కృషి విజ్ఞాన కేంద్రం ఓనిపెంట నందు పసుపు సాగులో యాజమాన్య పద్దతులపై జిల్లా స్థాయి సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో అరటి పరిశోధన స్థానం పులివేందుల అధిపతి మరియు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పి.సుశీల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సదస్సునకు ముఖ్యఅతిథిగా డాక్టర్ నారం.నాయుడు, పరిశోధన సంచాలకులు డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం విశిష్ట అతిథిగా డాక్టర్ ఈ.కరుణశ్రీ విస్తరణ సంచాలకులు, డాక్టర్ వైయస్సార్ విశ్వవిద్యాలయం విచ్చేయడం జరిగింది. డాక్టర్ నారం నాయుడు మాట్లిడుతూ పసుపు సాగులో మనదేశంలో ప్రస్తుత పరిస్థితులు, పరిశోధనల్లో వెల్లడైన కొత్త విషయాలు రైతులతో మాట్లాడి మైదుకూరు పసుపు రకం గురించి వివరించారు. విస్తరణ సంచాలకులు డాక్టర్ ఈ.కరుణశ్రీ మాట్లాడుతూ రైతులకు సాధారణంగా పంట యొక్క సాగులో అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉంటారని అయితే పంట నిర్వాహణలో సమస్యలు ఎప్పటికప్పుడు మారిపోతూ ఉంటాయని ఇలాంటి సదస్సులు రైతులకు కొత్త బలాన్ని ఇస్తాయని కాబట్టి రైతులు విశ్వవిద్యాలయ సంస్థలు నిర్వహించే కార్యక్రమాలకు తప్పక హాజరు కావాలని అన్నారు. అనంతరం డాక్టర్ ఎస్.బాలకృష్ణ సీనియర్ శాస్త్రవేత్త స్థానికంగా ఎదురవుతున్న సవాల గురించి క్లుప్తంగా వివరించారు డాక్టర్ బి.తనూజ ప్రియ రైతులకు పసుపు సాగులో అధిక దిగుబడులకు పాటించ వలసిన యాజ మాన్య పద్దతులపై సమగ్రంగా వివరణ అందించారు. రెండో రోజు కార్యక్రమంలో భాగంగా డాక్టర్. డి. శ్రీధర్, సీనియర్ శాస్త్రవేత్త, ఉద్యాన పరిశోధన స్థానం, అనంతరాజుపేట పసుపు సాగులో అధిక దిగుబడులు సాధించడానికి పాటించవలసిన యాజమాన్య పద్దతుల గురించి వివరించారు. డాక్టర్ సందీప్ నాయక్.జి, శాస్త్రవేత్త(ప్లాంట్ పాథాలజీ), ఉద్యాన పరిశోధన స్థానం అనంతరాజుపేట, పసుపు పంటలో వచ్చే తెగుళ్ళు, పురుగుల యాజమాన్య విధానాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమం లో అధిక సంఖ్యలో హాజరు అయినందుకు డాక్టర్. టి.సుశీల అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతాప్ రెడ్డి, అభుదయ రైతు, బీజేపీ రాష్ట్ర నాయకులు, బాల నర్సింహారెడ్డి, ఈ.డి.ఓ ఓనిపెంట, చైర్మన్ కూడా కార్యక్రమంలో పాల్గొని రైతులతో ముచ్చటించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొని సదస్సు విజయవంతం చేశారు.

## 9వ రోజకు చేరిన అంగన్వాడీల సమ్మె

ప్రొద్దుటూరు అర్బన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త



ప్రొద్దుటూరు సీఐటీయూ, ఏఐటీయూసీ అర్బన్ సెంటర్ల ఆధ్వర్యంలో జరుగుతున్న అంగన్వాడీల సమ్మె 9వ రోజుకు చేరుకుంది, అంగన్వాడీల సమ్మె తహసీల్దార్ కార్యా లయం నుండి టీబీ రోడ్డు మీదుగా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి అక్కడ నుంచి హోమస్‌పేట, సుధాటాకీస్, రాజీవ్‌సర్కిల్ మీదు గా ఎమ్మార్వో ఆఫీస్‌కు చేరుకున్నారు. సమ్మెను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నాగసుబ్బారెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకుండా మొండివైఖరి అనుసరిం చడం మంచి పద్దతి కాదని, ఎన్నికల ముందు అధికారం కోసం అనేక రకాల అబద్ధాలు చెప్పి అంగన్వాడీ వర్కర్లను పర్మినెంట్ చేస్తామన్నావు, 26000 వేతనాలు ఇస్తానన్నావు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తామని చెప్పి ఈరోజు మాట మార్చి మడమతిప్పి అంగన్వాడీలకు మొఖం చూపించకుండా రూమ్‌లో కూర్చొని బయటికి రావడం లేదని, 9రోజుల నుంచి మహిళలు రోడ్లెక్కి ఆందోళన చేస్తుంటే వారి సెంటర్ల కెల్లి వాలంటీర్లతో సచివాలయ సిబ్బందితో సెంటర్లు తాళాలు పగల గొట్టి సెంటర్లు నడుపుతామని చెప్పడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు విజయమ్మ, ఏఐటీయూసి రాష్ట్ర నాయకులు మంజుల అంగన్వాడీలకు మద్దతుగా ఐద్వా జిల్లా ప్రధానకార్యదర్శి ముంతాజ్ బేగం, ప్రొద్దుటూరు మహిళా సంఘం కార్యదర్శి వెంకటసుబ్బమ్మ, రాములమ్మ, టీడీపీ నాయకులు మౌనికా, హరిత మద్దతు తెలిపారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జి.ఈశ్వరయ్య, అంగన్వాడీ కార్యదర్శి సుబ్బలక్ష్మి, నాగలక్ష్మి, రాజీ, నిర్మల, సునీత, పద్మ, అంగన్వాడి వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లీగల్ లిటరసీ క్లబ్ తనిఖీ

కడప లీగల్, డిసెంబరు 20, ప్రభాతవార్త

నగరంలోని ఎర్రముక్కపల్లెలో ఉన్న గాంధీనగర్ మున్సిపల్ హైస్కూలులో ఉన్న లీగల్ లిటరసీ క్లబ్‌ను బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫక్రుద్దీన్ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 గురించి వివరించారు. చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు.

### చౌడమ్మ వృద్ధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు

నగరంలోని రామాంజనేయపురం చౌడమ్మ వృద్ధాశ్రమాన్ని ఆయన బుధవారం సందర్శించి న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. వృద్ధులను చూసుకోవాల్సిన బాధ్యత వారి పిల్లలదే అని విస్మరిస్తే శిక్షార్హులవుతారన్నారు. ఈ కార్యక్రమంలో చౌడమ్మ ఓల్డేజ్ హోం నిర్వాహకులు సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

## చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి

### - బీసీ సంక్షేమ సంఘం నాయకులు

కడప వైద్యవిభాగం, డిసెంబరు 20, ప్రభాతవార్త



చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలని అలా చేయనిచో కేంద్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, వర్కింగ్ ప్రెసిడెం ట్ గోవింద నాగరాజు, ప్రధాన కార్యదర్శి త్రివిక్రం, బీసీ పార్లమెంటు అధ్యక్షులు బొర్రా రామాంజనేయులు, సలహా దారు సుంకేసుల ఖాదర్‌బాషా అన్నారు. బుధవారం స్థానిక పాత రిమ్స్‌లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే పార్లమెంటు సమావేశంలో బీసీల రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టాలని జిల్లా కార్యవర్గం మొత్తం ముక్త కంఠంతో డిమాండ్ చేశారు. బీసీలకు జనగణన కేంద్ర ప్రభుత్వం వెంటనే చేపట్టాలని కోరారు. నూతనంగా ఎన్నికైన పార్లమెంటు అధ్యక్షులు రామాంజ నేయు లు జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీసీ సీనియర్ నాయకులు కళ్యా సుధాకర్, గురుస్వామి, మునిరత్నంగౌడ్, రామ్మూర్తి న ఆయుడు, నరసింహా, మల్లికార్జున యాదవ్, నాగభూషణం, ఆచారి, తగిలి వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, దస్తగిరి, రంగయ్య, టి.మల్లికార్జున యాదవ్, శ్రీనివాసులు, సుబ్బారావు, నారాయణమ్మ, జయశ్రీ, జింకా జయలక్ష్మి, ధనలక్ష్మి, యువ నాయకులు సీఆర్ఐ సునీల్, నంద్యాల నాగరాజు, నంద్యాల సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## సీఎం సేవలు ప్రశంసనీయం

కడప వైద్యవిభాగం, డిసెంబరు 20, ప్రభాతవార్త

కడప నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న ప్రేమాలయం నిరాశ్రయుల వసతి గృహంలో ఏపీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం శుభ సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు ఎస్.అహ్మద్ బాషా (సాజన్) ఆధ్వర్యంలో నిరాశ్రయుల మధ్య కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రా ప్రజలకు దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలను సీఎం జగన్ అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని సీఎం జగన్ పాలన ప్రశంసనీయమన్నారు. అనం తరం జిల్లా అధ్యక్షుడు అహ్మద్ బాషా సాజన్ సేవలను అభినందిస్తూ ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో ఆశ్రమం మేనేజర్ శ్రీనివాసులురెడ్డి, వైసీపీ యువ నాయకులు నూర్‌బాషా, సమీర్, ఖాసీం, అబ్బాస్, కలీం బాషా పాల్గొన్నారు.

## బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీలో పుట్టా సుధాకర్ యాదవ్

ఖాజీపేట డిసెంబర్ 20, ప్రభాతవార్త



అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలని ఎండగడుతూ ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి కేవలం బాబుతో సాధ్యమని ప్రజలకి భరోసాని ఇస్తూ తెలుగుదేశం చేపట్టిన బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారంటీ కార్యక్రమాన్ని మైదుకూరు నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్ మంగళవారం నాడు ఖాజీపేట మండలం పుల్లూరు పంచాయతీ సర్వర్ ఖాజీపేటలో నిర్వహించారు. ఇంటింటికీ, గడపగడపకూ తిరుగుతూ మహిళలు, రైతులు, ప్రజలను కలిసి బాబు ప్రకటించిన మ్యానిఫెస్టో లోని పథకాలను వివరిస్తూ ప్రత్యేకించి మహాశక్తి పథకం గురించి వివరిస్తూ ముందుకు సాగారు. కుటుంబానికి సంవత్స రానికి మూడు సిలిండర్లు, మహిళలకు జిల్లాలో ఆర్టీసీ ఉచిత ప్రయాణం, చదువుకునే పిల్లలకు ఒక్కరికీ 15వేలు, మహిళలకు నెలకు 15 వందలు తదితర పథకాలను ప్రజలకి వివరించారు. వైకాపా దౌర్జన్యాలని, అవినీతిని ఖండిస్తూ అభివృద్ధికి మారుపేరు తెదేపా అని అవినీతికి మారుపేరు వైకాపా అని పేర్కొ న్నారు. కార్యక్రమంలో ఖాజీపేట తెదేపా మండల అధ్యక్షులు లక్ష్మిరెడ్డి, తుట్టే రాముయాదవ్, దాసరి శ్రీనివాసులు, గోవిందు సుబ్బయ్య, హబీబ్, రమణ హరి నాథ్ రెడ్డి, సిద్దారం ఖదీరుల్లా, టీడీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఫరూఖ్, పల్లె గంగాధర్, తెదేపా నేతలు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పుట్టినరోజు జరుపుకున్న ఎమ్మెల్యే రాచమల్లు

రాజుపాళెం, డిశంబరు20, ప్రభాతవార్త



మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలోని వృదా శ్రమంలో బుదవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తన పుట్టినరోజు వేడుకను జరుపు కొన్నారు. ఆశ్రమంలోని వృద్దులతో కలిసి కేక్‌నుకట్‌చేసి అక్కడి వారితో జరుపుకోవ టంతో ఆశ్రమంలోని వృద్దులు ఎంతో సంబరపడ్డారు. ఎమ్మెల్యే రాచమల్లు వృద్దుకు కేక్‌ను తినిపించారు. మొదట పుణ్యక్షేత్రంలోని శ్రీసంజీవరాయస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ పండితులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. పలువురు వైసిపి నాయకులు మండల ఉపాధ్యక్షులు వెలవలి నారయణ రెడ్డి, మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, బలరామిరెడ్డి, రాష్ట్ర పద్మశాలి కార్పోరేషన్ చేర్మేన్ జింకావిజయలక్ష్మీ, పోరెడ్డినరశింహ్మారెడ్డి, కల్లూరు నాగేంద్రారెడ్డి, మండల ఉపాధ్యాక్షురాలు కె.సుబ్బరత్నమ్మ, మండల పరిధిలోని పలు గ్రామాల నాయకులు అభిమానులు ఎమ్మెల్యేకు పుష్పగచ్చం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామంలోని టిటిడి కళ్యాణ మంటపంలో బుదవారం ఎమ్మెల్యే రాచమల్లుశివప్రసాదరెడ్డి పుట్టిన రోజు సందర్బంగా వైసిపి యువనాయకులు ముడియం గౌతంరెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీదీప రక్తదాన శిబిరంలో దాదపు 30 మంది యువకులు రక్తదానం చేశారు. రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలించి రక్తదాతలను పలకరించి అభినందించారు. అనంతరం అక్కడే ఎర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంను ఎమ్మెల్యే ప్రారం భించి స్వయంగా వడ్డించారు. కార్యక్రమంలో జింకా విజలక్ష్మీ, వెలవలి నారా యణ రెడ్డి, సుబ్బరత్నమ్మ, శేఖరరెడ్డి, రాజారాంరెడ్డి, పోరెడ్డినరశింహ్మారెడ్డి, నాగేంద్రా రెడ్డి, బలరామి రెడ్డి, శివశంకరరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసుల రెడ్డి, రంగారెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి పాల్గోన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

రాజుపాళెం డిశంబరు 20, ప్రభాతవార్త



మండల పరిధిలోని పగిడేల గ్రామం సమీపంలో వెల్లాల బైపాస్ క్రాస్‌రోడ్డు వద్ద మంగళవారం రాత్రి మోటారు సైకిల్ ప్రమాదంలో మండ్ల శివప్రసాద్ (25) యువకుడు అక్కడికి అక్కడే మృతి చెందాడు మృతుడికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. కూలి పని చేసుకొని జీవనం సాగించుకొను శివప్రసాద్ రోజు మాదిరిగా ప్రొద్దుటూరు వెళ్ళి కూలి పని చేసుకొని తిరిగి స్వగ్రామం అయిన గోపల్లె గ్రామానికి మోటారుసైకిల్ పైనవెళ్ళు క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికి అక్కడే మృతిచెందటంతో యస్ఐ రాజగోపాల్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈప్రమాదం జరిగిన ప్రాంతంలో రైతులు వరి ధాన్యంను రోడ్డుపైనే ఆరబెట్టుకోవటం విశేషం. ఏదిఏమైనప్పటికి ఓనిరుపేద కుటుం బ సభ్యులు కుటుంబ పెద్దదిక్కును కోల్పోయి భార్యపిల్లలు అనాధలు అయ్యారు.

## భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీలు


రాయచోటి రూరల్, డిసెంబరు 20, ప్రభాతవార్త



సీఎం జగన్ పాదయాత్రలో ఇచ్చిన హామీలలో భాగంగా అంగన్‌వాడీలకు వేతనాలు పెంచుతా మని హామీ ఇచ్చి ఇంత వరకు పెంచలేదని అందుకు అనుగుణంగా బుధవారం రాయచోటి పట్టణంలో భిక్షాటన చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని 8 రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాజెక్ట అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో అంగన్‌వాడీలు ఓట్లు అవసరమని ఇది గుర్తించు కోవాలని సీఎం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దైవసేవకులకు బట్టలు పంపిణీ

కడప కార్పొరేషన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:



సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని కడప నగర మేయర్ కె.సురేష్ బాబు కొనియాడారు. వైఎస్ఆర్‌సీపీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి చైతన్య, మార్కెట్ యార్డు డైరెక్టర్ పల్లెకొండు సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో ఏపీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బుధవారం కడప అపూర్వ కల్యాణ మండపంలో దైవ సేవకులకు పాస్టర్లకు బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ సురేష్‌బాబు మాట్లాడుతూ సంక్షేమం సారథి, నవరత్నాల ప్రధాత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో పాస్టర్లు, కార్పొరేటర్లు మల్లికార్జున, కిరణ్, వీరారెడ్డి పాల్గొన్నారు.

## ఎస్సీలకు ఇళ్ల పట్టాలివ్వాలని తహసీల్దారుకు వినతి

కడప కార్పొరేషన్, డిసెంబరు 20, ప్రభాతవార్త:

బుసిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాల్సిందిగా కమలాపురం బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చంద్రమోహన్‌రెడ్డి తహసీల్దారును కోరారు. ఈ మేరకు బుధవారం సి.కె.దిన్నె మండల తహసీల్దారుకు ఎస్సీ కాలనీ వాసులతో కలిసి బీజేపీ నేత చంద్రమోహన్‌రెడ్డి వినతిపత్రాన్ని అందించారు.

## బ్యాడ్మింటన్ పోటీలు

ఓబులవారిపల్లె, డిసెంబరు 20, ప్రభాతవార్త

ఓబులవారిపల్లె మండలంలోని ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు రూపానందరెడ్డి తనయుడు సాయి వికాస్‌రెడ్డి తెలిపారు. ఓబులవారిపల్లిలో జనవరి 6, 7 తేదీల్లో జరగనున్న బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో మొత్తం స్పానరర్‌గా ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ తొలి విడతగా బ్యాడ్మింటన్ నిర్వహణ ఖర్చులకు రూ.50వేలు చెక్ ద్వారా అందజేశారు.

## కులాల కార్పొరేషన్లలో అన్యాయం

కడప కార్పొరేషన్, డిసెంబరు 20, ప్రభాతవార్త



కుల కార్పొరేషన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని నిధులు ఏమాత్రం విడుదల చేయలేదని బీసీలకు మొండి చెయ్యి చూపిందని బీజేపీ ఓబీసీ మధ్య జోనల్ ఇన్‌ఛార్జి గురుగణేష్, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి బాల కృష్ణ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ లక్ష్మీనారాయణరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రభుకుమార్‌లు అన్నారు. బుధవారం కడప నగరంలో బీజేపీ కార్యాలయంలో కడప జిల్లా ఓబీసీ మోర్చా జిల్లా పదాధికారులు సమావేశం నిర్వహించారు. అనంతరం నిరసన ర్యాలీ నిర్వహించారు. కులాల కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేయాలని జిల్లా కలెక్టరుకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాల కార్పొరేషన్ల విషయంలో పేరు గొప్ప ఊరు దిబ్బగా మారిన చందంగా పేరుకేమో 56 కులాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేశామని వాటికి ఛైర్మన్లను, డైరెక్టర్లను నియమించామని ఘనంగా చెబుతున్నా జగన్ ప్రభుత్వం వాటికి నిధులు మాత్రం విడుదల చేయలేదని దుయ్యబట్టారు. కులాల కార్పొరేషన్ల విషయంలో ఏమాత్రం విధి విధానాలు ఖరారు చేయలేదన్నారు. 50 శాతం పైగా ఉన్న బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. కుల కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల ఉద్యమాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్రనేత బత్తల పవన్ కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా ఇన్‌ఛార్జి శారదమ్మ, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుర్గం దస్తగిరి, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు షిండే భాస్కర్, కడప జిల్లా ప్రధాన కార్యదర్శులు మంజుల, రామకృష్ణ, నాగమల్ల నాగరాజు, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కల్యాణ్, బీజేపీ నేత లక్ష్మణరావు, జిల్లా కార్యదర్శి శాలివాహన్ ఓబీసీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా డంపింగ్ యార్డ్

కడప వైద్యవిభాగం, డిసెంబరు 20, ప్రభాతవార్త



రాజంపేట నియోజకవర్గంలోని సిద్దవటం మండలానికి సంబంధించిన కడపాయపల్లె పంచాయతీ, లింగంపల్లి పంచాయతీలకు సంబంధించి డంపింగ్ యార్డును కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేసి ఏర్పా టు చేయడం జరిగిందని కానీ డంపింగ్ యార్డులో ఎటువంటి చెత్త కూడా వేయడం లేదని యువజన కాంగ్రెస్ రాజంపేట అసెంబ్లీ ప్రెసిడెంట్ నందిమండలం వెంకట సుబ్బయ్య ఆరోపించారు. ఇక్కడ ఉన్న అధికారులు మాత్రం జిల్లా అధికారులు వచ్చేటప్పుడు మాత్రం డంపింగ్ యార్డులోఉండే కంపను శుభ్రం చేసి దాని లోపల పొడి చెత్తను తడిచెత్తను వేసి రోజు ఇక్కడ వేసినట్లు అధికారులకు చూపించడం జరుగు తోందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు, మరికొందరు పాల్గొన్నారు.

## ఆలయ స్థలాన్ని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు

పెండ్లిమర్రి, డిసెంబరు 20, ప్రభాతవార్త



మండలంలోని వెల్లటూరు గ్రామంలో ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానానికి సంబంధించిన సర్వే నంబరు 193/2 0.38 సెంట్లు స్థలాన్ని ఆక్రమించి నిర్మాణం చేపట్టిన వారికి బుధవారం రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఎగ్జిక్యూటీవ్ అధికారి ఎ.శ్రీనివాసులు నోటీసులు అందుకున్న వారు 7 రోజులలోపు తమ అక్రమ నిర్మాణాలు తొలగించాలని లేనిపక్షంలో వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నోటీసులు అందుకున్న వారిలో మల్లేశ్వరరావు, మైసూరారెడ్డి, సుగుణారెడ్డి, మొగిలి చంద్రమోహన్, విశ్వనాథ్‌రెడ్డి, వెంకట సుబ్బయ్య ఉన్నారన్నారు.

## నేడు పీఆర్ హైస్కూల్లో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

జమ్మలమడుగు, డిసెంబరు 20, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 51వ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే డా.మూలె సుధీర్‌రెడ్డి గురువారం పీఆర్ హైస్కూలు నందు విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరుగుతుందని వైసీపీ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేస్తారన్నారు. పాస్టర్లకు దుస్తులు పంపిణీ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు.

## జిల్లా బీజేపీ మీడియా ప్యానలిస్ట్‌గా యర్నాగు భాస్కర్‌రెడ్డి

గాలివీడు, డిసెంబర్ 20(ప్రభాతవార్త):

అన్నమయ్య జిల్లా బీజేపీ మీడియా ప్యానలిస్ట్‌గా రాయచోటి నియోజకవర్గ గాలివీడు మండల వాసి యర్నాగు భాస్కర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర బీజేపీ మీడియా ఇన్‌చార్జ్ పాతూరి నాగభూషణం ఉత్తర్వులు విడుదల చేశారు. ఈయన విద్యార్థి నాయకుడుగా ఇటీవల వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా కేంద్ర ప్రథకాలు, రాష్ట్రానికి కేంద్ర సాయంపై ఉపన్యాసాల ద్వారా అవగాహన కల్పనకు కృషి చేశారు. గ్రామస్థాయి నుండి బీజేపీ సిద్ధాంతాలను వివరించి తద్వారా రానున్న ఎన్నికలలో నరేంద్రమోడీ మూడవ సారి ప్రధానమంత్రి కావాలని లక్ష్యంతో కృషి చేస్తున్నారు. నాటి విద్యార్థి ఉద్యమాల పోరుబిడ్డగా యర్రనాగు భాస్కర్‌రెడ్డి నేడు బీజేపీ అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే ఇటీవల నూతన జిల్లాగా ఏర్పడిన అన్నమయ్య జిల్లాలో కరువు మండలంగా పేరొందిన గాలివీడు మండలం కీ.శే.యర్రనాగు గంగిరెడ్డి, రాణెమ్మ దంపతుల ప్రథమ పుత్రుడు యర్రనాగు భాస్కర్‌రెడ్డి విద్యాభ్యాసం లో అంతా రాయచోటి గ్రాడ్యువేషన్ విద్య మాత్రం ఉద్యమాల ఊపిరైన మదనపల్లి బీటీ కళాశాలలో 1995 నుండి 1998 మధ్య కాలంలో అభ్యసించడం జరిగింది. విద్యార్థుల సమస్యలపై అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) కళాశాల అధ్యక్షుడిగా మరియు మదనపల్లి పట్టణ ఏబీవీపీ అధ్యక్షుడిగా అలుపెరగని పోరాటం చేశారు. భాస్కర్‌రెడ్డిని జిల్లా నియోజక వర్గ బీజేపీ నేతలు బీజేపీ గాలివీడు మండల అధ్యక్షులు గొట్టమిట్ట శ్రీనివాసులరెడ్డి పలువురు పార్టీ నాయ కులు అభినందనలు తెలిపారు. అనంతరం భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ మూడు రాష్ట్రాల్లో విజయదుందుభి మోగించిన బిజెపి అన్నారు. పదవి రావడానికి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి, జాతీయ కార్యదర్శి వై.సత్య కుమార్‌కి, అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షుడు సాయిలోకేష్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**BEFORE THE HON'BLE DEBT RECOVERY TRIBUNAL - II AT: HYD**
**I.A.No. 2182 of 2023**
**in**
**O.A. No. 337 of 2022**

**Between :-**
Union Bank of India, Rajampet Branch, Kadapa District, rep. by it's Chief Manager
**...Petr/Applicant**

**Vs.**

M/s. Sravani Mineral & 6 others
**...Respts/Defendants**

**Notice by Paper Publication for showing cause as to why the Relief prayed for should not be granted**

To
**R-7. Mrs. Chejarla Subhadra,** W/o. C. Rama Subbaraju, D. No. 4-79, Mulakkayalapally (V), Rajampet, Kadapa District - **516115**
**R-8. Mrs. Kadimella Swamirajugari Sujatha,** D/o. Late A. Seshamma (D-6), C/o. Mr. K. Raja Shekar D. No.8/48-V, Beside Mannur Police Station, Balija Street, Rajampet, Kadapa District, Andhra Pradesh **516115**
**R-9. Mrs. Kadimella Ramasubbamma**, D/o. Late A. Seshamma (D-6), C/o. Mr. K. Raja Shekar, D.No.8/48-V, Beside Mannur Police Station, Balija Street, Rajampet, Kadapa District, Andhra Pradesh **516115**

Take notice that the petitioner has moved the above application for bringing you along with others at the legal representatives of Late Mrs. A. Seshamma on record in main O.A 337 of 2022 as Defendants No.7 to 9, the notices taken out to you have been returned un-served. The Hon'ble Tribunal ordered notice. The above mentioned respondents are therefore called upon to appear before the Hon'ble P.O., DRT-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or through an Advocate, in support of their defense on 26.02.2024 at 11.00 A.M and show cause as to why the reliefs prayed for should not be granted, failing which the application will be decided as per law.

**'BY ORDER'**
**M/s. V. RAGHU**
**K. Chiranjeevi Reddy**
Advocates
**4-1-750, J.N. Road,**
**Hyderabad-500001**
**Mb.9440051529.**
**COP No.3617/2020**
raghuadvocate17@yahoo.in

## ప్రాంగణ ఎంపికల్లో ఆదిత్య విద్యార్థులకు ఉద్యోగాలు

మదనపల్లె, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



తిరుపతిలోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్ టెలికాం సర్వీసెస్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ వారు నిర్వహించిన ప్లేస్‌మెంటు ఇంటర్వ్యూల్లో ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. రెండురోజుల క్రితం తిరుపతిలో జరిగిన ఇంటర్వ్యూల్లో కళాశాలలో ఇంజనీరింగ్ చదువుతున్న కె.హేమకిరణ్ సాయి, ఎల్.హేమంత్ అరుణ్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి ఏడాదికి రూ.2.4 లక్షలు ప్యాకేజి ఉంటుందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని డైరెక్టర్ తో పాటు హెచ్ఓడి భాస్కర్ అభినందించారు. సాంకేతికతను ఉపయోగించుకొని విద్యార్థులు మరింత ముందుకు వెళ్ళాలన్నారు. కార్యక్రమంలో టిపిఓ మనోజ్ కుమార్, ఎన్.వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు.

## 23న వైకుంఠ ఏకాదశి వేడుకలు

మదనపల్లె, డిసెంబర్ 20 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అనపగుట్ట శ్రీవారినగర్ నందు వెలసియున్న శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు ఈనెల 23న శనివారంన వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు రమేష్‌స్వామి తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఉదయం 3గంటలకు అభిషేకం, 5గంటలకు ఉత్తర ప్రవేశ దర్శనం ఉంటుందన్నారు. భక్తాదులు ఉత్తర ద్వార ప్రవేశం చేసి స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరిం చాల్సిందిగా కోరారు. ప్రతి ఏటా వైకుంఠ ఏకాదశి సందర్భంగా శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకాలు, పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### జనసేన నాయకులు శ్రీరామ రామాంజనేయులు

మదనపల్లె, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



ప్రజాసమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం చెందిందంటూ జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీరామ రామాంజనేయులు తెలిపారు. బుధవారం పట్టణంలోని నీరుగట్టువారిపల్లె, గౌతం స్కూల్ ప్రాంతంలో జనసేన, టిడిపి సంయుక్తంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి దారం అనితతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కూల్‌కు ఆనుకొని డంపింగ్‌యార్డు ఉండడం వల్ల పిల్లలు దుర్వసనతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. చెత్తపన్ను వసూలు చేస్తున్న ప్రభుత్వం బడిపక్కనే చెత్త వేయడం ఎంతవరకు సంమంజస మంటూ ప్రశ్నించారు. బడిపిల్లలకే కాకుండా చుట్టుపక్కల ప్రాంత ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేనలను ఆదరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, చంద్రశేఖర్, కవిత, సుకన్య, ప్రసన్న, మాదవి, అమర, బహుదూర్, శివ పాల్గొన్నారు.

## సిఎం జన్మదిన వేడుకలను విజయవంతం చేయండి

### నేడు మల్లెలచే డ్రైవర్లకు యూనిఫామ్ పంపిణీ

మదనపల్లె, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి నేడు గురువారం జరిగే జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలంటూ మల్లెల పౌండేషన్‌కు చెందిన నాయకులు పిలుపు నిచ్చారు. మల్లెల పౌండేషన్ ద్వారా పట్టణంలోని మిషన్‌కాంపౌండ్ గ్రౌండ్‌లో ఆటో డ్రైవర్లతో పాటు వారి కుటుంబసభ్యులకు చీరలు పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి అభిమానులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలన్నారు. గత పదేళ్ళుగా మదనపల్లె నియోజకవర్గంలో మల్లెల పవన్‌కుమార్‌రెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. జన్మదినం సందర్భంగా మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు నరేంద్రరెడ్డి, నాగరాజు, జ్యోతి వరప్రసాద్, సలీం, బాబ్‌జాన్, సుధాకర్‌రెడ్డి, నరసింహ, ప్రసాద్ నాయక్, రాజన్న, నాగరాజు పాల్గొన్నారు.

## మిట్స్‌కళాశాలకు మాట్‌ల్యాబ్‌చే గుర్తింపు

కురబలకోట, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



మదనపల్లె సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలకు మాట్‌ల్యాబ్ నుంచి అరుదైన గుర్తింపు వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువ రాజ్ తెలిపారు. బెంగుళూరుకు చెందిన మాత్‌వర్క్స్ ఎడ్యుకేషన్ సేల్స్ మేనేజర్ జహిదా వసీం చేతుల మీదుగా ఈ గుర్తింపు ధ్రువీక రణ పత్రాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్‌కు అందజేశారు. జాతీయస్థాయిలో 40కళాశాలకు గుర్తింపు రాగా అందులో మిట్స్ కళాశాల కూడా ఒకటని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాగాదిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## కోవిడ్ నిబంధనలు పాటిద్దాం... ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

### డాక్టర్ చంద్రశేఖర్‌నాయక్

పీలేరు, డిసెంబరు 20 ప్రభాతవార్త



మండలంలోని గూడరేవుపల్లెలో కోవిడ్ జె యన్ -1 వ్యాధి ఉనికి అంశంపై అవగాహన కార్యక్రమం బుధవారం డాక్టర్ చంద్రశేఖర్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కొత్త వేరియంట్‌లో భయం వద్దని ఆరోగ్య నియమాలు పాటిస్తూ మన ల్ని మనం కాపాడు కోవాలన్నారు. గత కోవిడ్ దాని వస్తతి, అనుభవాలను దష్టి లో ఉంచుకుని తరచూ శాస్త్రీయంగా మాస్కులు చుట్టుకోవడం, దగ్గి నప్పుడు, తుమ్మినప్పుడు మూతికి ముక్కుకు గుడ్డ అడ్డు పెట్టుకోవడం, వీలై నంత వరకు రద్దీ ప్రదేశాలకు దూరంగా ఉండడం చేతులు శుభ్రం చేసుకోవడం, భౌతిక దూరం పాటించడం చేయాలన్నారు. జ్వరం, ఒళ్లునొప్పులు, నీరసం, జలుబు, దగ్గు, శ్వాస తీసుకోవ డంలో ఇబ్బంది లాంటి పరిస్థితి ఉంటే నిర్లక్ష్యం చేయ కుండా ప్రభు త్వాసుపత్రిలో చికిత్స నిమిత్తం రావాలని వ్యాధులు గూర్చి అధికారిక ప్రకట నల్ని గమనించాలని సూచించారు. కార్యక్రమంలో కొండయ్య, కష్ణయ్య, ఏఎన్ ఎం ఫామున్నీసా, సీహెచ్ఓ లావణ్య, ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## 2024 నూతన సంవత్సర కేలండర్ మంత్రిచే ఆవిష్కరణ

కేవి.పల్లె, డిసెంబరు 20 ప్రభాతవార్త

భూగర్భ అటవీశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేతులు మీదుగా నూతనసంవత్సరం 2024 కు సంబంధించి జడ్పీటీసీ సభ్యురాలు గజ్జల శ్రుతి ముద్రించిన క్యాలెండర్‌ను తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ మండల అభివద్ది కోసం కషిచేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మండల యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, వైసీపీ నాయకులు వెంకటరమణ, పెద్దిరెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బినామీ ఏజెన్సీలు రద్దు చేయండి

మదనపల్లెక్రైం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



మదనపల్లె బ్రాంచ్‌లో సబ్‌స్టాప్‌గా పనిచేస్తున్న వారికి బినామి ఏజెన్సీలు రద్దు చేయాలని స్థానిక విలేకర్లతో అధ్యక్ష, కార్యదర్శులు వెంకట రమణారెడ్డి, చెక్కా రామ్మోహన్ తెలిపారు. ఎల్‌ఐసిబ్రాంచ్‌లో సబ్ స్టాప్‌లుగా పనిచేస్తున్న శ్రీకాంత్, ప్రతాప్ శ్రీనివాసులు అనే ముగ్గురు సబ్‌స్టాప్‌లుగా పనిచేస్తూ వారి భార్యల పేరుమీద ఏజెన్సీ తీసుకొని బ్రాంచ్‌లో అవకతవకలకు పాల్పడుతున్న సబ్‌స్టాప్ విధుల నుంచి తొలగించి వారి బినామీ ఏజెన్సీలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి మీద ఆధారపడి జీవిస్తున్న ఏజెంట్లుకు వ్యాపార విషయంలో తీవ్రంగా నష్టం పోతున్నారు. ఏజెంట్స్‌కు వచ్చే వ్యాపారాన్ని దోచుకుంటు తీవ్ర అన్యాయం చేస్తున్నారు. ఈ సమస్యను మేనేజ్‌మెంటు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అధ్యక్షులు వెంకటరమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి చెక్కా రామ్‌మోహన్, జాయింట్ సెక్రటరీ సోంపల్లి రమేష్ పాల్గొన్నారు.

## మహాకార్యా పౌండేషన్‌చే స్పెషల్ డ్రైవ్ చైల్డ్ కార్యక్రమం

మదనపల్లెక్రైం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



మహాకార్యా అసోసియేషన్ సంస్థ చే చైతన్య స్వచ్ఛందసేవాసంస్థ ఆధ్వర్యం లో స్పెషల్ చైల్డ్ డ్రైవ్ నిర్వహించారు. రెండు రోజులుగా వీధి బాలల నమోదు కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగానే పిల్లలు వీరయ్య, గాయత్రి, సూరి బాబు తదితర విద్యార్థులను మహాకార్యా వ్యవస్థాపకులు కె.పూర్ణిమ సమక్షంలో చైతన్య సంస్థ జివిఎస్.బాబు, జనరల్ సెక్రటరీ కవితరాణిల సమక్షం లో పిల్లలను చేర్చడం జరిగిందన్నారు. ఈ పిల్లలకు చెందిన సంరక్షకులు ప్రతినెల రెండవ ఆదివారం వచ్చి చూసుకోవచ్చునని, మూడేళ్ళ వరకు ఉన్న పిల్లలు విద్యా బుద్దులు మా రెండు సంస్థలు కలసి నేర్పించబడుతాయని పూర్ణిమ తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి కోసం బిజెపి సంతకాల సేకరణ

రామసముద్రం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



జాతీయ రహదారి కోసం సంతకాల సేకరణ చేస్తున్నట్లు మండల బిజెపి నాయకులు క్రిష్ణమూర్తి తెలిపారు. మదనపల్లె, చెంబకూరు, రామ సముద్రం మీదుగా ముళ్‌బాగల్‌కు జాతీయ రహదారి ప్రజలకు ఎంతో సౌకర్యార్థంగా ఉంటుందని రవాణా శాఖ అధికారులు రహదారి వేయించాలని ప్రజలు కోరారు. ఈ రోడ్డు వేయడం వల్ల నాలుగు గంటల ప్రయాణం రెండు గంటల్లో ముగుస్తుందని తెలిపారు. దీంతో బిజెపి నాయకులు సంతకాల సేకరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## పురుగుల మందు సేవించి వివాహిత ఆత్మహత్య

రామసముద్రం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :



మండలంలోని నారిగానిపల్లె గ్రామానికి చెందిన రంగప్ప భార్య సావిత్రమ్మ ఆత్మహత్యకు పాల్పడింది. ఎస్ఐ చంద్రశేఖర్ కథనం మేరకు వివరాలిలా వున్నాయి. నెక్కొంది పంచాయితీ పెద్ద ఆలసాపురం గ్రామానికిచెందిన వెంకటరమణ, వెంకటమ్మ మూడవ కుమార్తె సావిత్రమ్మ నారిగానిపల్లె పూలకుం టపల్లెకు చెందిన లక్ష్మన్న కుమారుడు రంగప్పతో వివాహం జరిపించారు. వీరికి వైష్ణవి, వేణు ఇద్దరు పిల్లలు కలరు. భార్యభర్తల మద్య తరచూ గొడవలు జరిగేవి. దీంతో జీవితంపై విరక్తి చెందిన సావిత్రమ్మ పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. తిరుపతికిలోని స్విమ్స్‌లో చికిత్సలుపొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గడప గడప ప్రోగ్రామ్‌లో వైఎస్సార్‌సీపీ నాయకులు

పీలేరు, డిసెంబరు 20 ప్రభాతవార్త



పట్టణంలోని తిలక్‌రోడ్డు, ఎన్టీఆర్ నగర్, ప్రకాశంరోడ్డు లలో గడప గడప ప్రోగ్రామ్, వార్డు బాట కార్యక్రమంలో సర్పంచి జీనత్ షఫీ, వైసీపీ నాయకులు పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసు కుని తక్షణమే పరిష్కరిస్తూ ఆత్మీయంగా పలకరిస్తూ నీటి సమస్య, కాలువల సమస్య, వీధి దీపాలు, సమస్యలను పరిష్కరిస్తూ వీదులలోని చెత్త తక్షణమే శుభ్రపరుస్తూ వార్డుబాట కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువ నాయకులు జీవి.రాకేష్‌రెడ్డి, సర్పంచి జీనత్‌షఫీ, మైనారిటీ జనరల్ సెక్రటరీ హుమయూన్, కష్ణారెడ్డి, జైపాల్‌రెడ్డి, నరేష్, వైసీపీ యూత్ నాయకులు జావిద్, సచివాలయ కన్వీనర్ సునీల్‌రెడ్డి, ఏఎస్ హబీబ్, శ్రీనాథ్, సత్యం, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, గహసారధులు, వలంటీర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## 20 లీటర్ల సారా స్వాధీనం-600 లీటర్ల ఊట ధ్వంసం

పీలేరు, డిసెంబరు 20 ప్రభాతవార్తః



స్థానిక ఎస్ఈబీ అధికారులకు అందిన ముందస్తు సమాచారం మేరకు కలకడ మండలంలోని ఎనుగొండపాలెం, దిగువ తాండా గ్రామం వద్దగల దిగువపాలెం నుంచి చెరువు ముందరపల్లె రోడ్డు వద్ద వాహనములు తనిఖీచేయగా కలకడ మండలంలోని ఎనుగొండపాలెం దిగువ తాండాకు చెందిన బుక్కే చంద్రనాయక్(30) అతను ద్విచక్రవాహనంలో 20లీటర్లు సారా తీసుకొస్తుండగా సారాతోపాటు వాహనాన్ని సీజ్‌చేసి అతనిని అరెస్టు చేయడమైంది. అనంతరం ఎనుగొండపాలెం దిగువతాండాకు తూర్పున గల అటవీ ప్రాంతంలో దాడులు చేయగా సుమారు 600 లీటర్లు నాటుసారా ఊట ఉండగా ద్వంసం చేసి కేసు నమోదుచేశామన్నారు. ఈదాడులలో వినోద్ కుమార్ నాయక్ ఏఎఫ్ఎస్, పీలేరు ఎస్ఈబీ సీఐ గురుప్రసాద్, ఎస్సై లక్ష్మీ నరసయ్య, సిబ్బంది యోగానంద, సుధాకర్, బాలకష్ణ, లోకేషులు పాల్గొన్నారు.

## రేపు రాజంపేటలో కలెక్టర్ ప్రత్యేక స్పందన కార్యక్రమం

### ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం

రాజంపేట అర్బన్, డిసెంబరు 20 ప్రభాతవార్త

జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ శుక్రవారం రాజంపేట మండల పరిషత్ కార్యాలయంలో జరిగే ప్రత్యేక స్పందన కార్యక్రమంలో పాల్గొంటారని తహశిల్దారు ఎం. సుబ్రమణ్యంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మండలస్థాయిలోని ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కలెక్టర్ ఈ ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో దండోరా వేయించి ప్రజలు సమస్యలు కలెక్టర్‌కు స్వయంగా కలిసి తెలియజేసేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని విఆర్ఓలను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

## నిరుపేద గిరిజనులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలి

### సీపీఐ డిమాండు

కేవి.పల్లె, డిసెంబరు 20 ప్రభాతవార్తః



మండలంలోని మఠంపల్లె గ్రామ పంచాయతీలోని కలికిరి వాండ్లపల్లెలో నివాసం ఉంటున్న నిరుపేద గిరిజన కుటుంబాలకు ఇంటి స్థలాలు ఇవ్వాలని అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములు కాపాడాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్, వెంకటేష్ ఆద్వర్యంలో గిరిజనులు బాధితులతో కలిసి స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు,గిరిజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీఎల్ వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ అనుబంద విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమతతేజ సంయుక్తంగా మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో జగన్‌మోహన రెడ్డి ప్రభుత్వం, ఆపార్టీ నాయకులు జగనన్న కాలనీల పేరుతో ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చామని చెబుతున్నా ఇల్లు లేని గిరిజనులు వారి కంటికి కనపడలేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిగారికి గిరిజన ఓట్లు మాత్రం కావాలి వారి బంధువుల భూములు పక్కన మాత్రం దళిత గిరిజనుల ఇళ్ల ఉండకూడదా అని వారు ప్రశ్నించారు. తహశీల్దారు సైతం ఈవిషయంపై ఏదో విధంగా నిర్ణయం తీసుకుని సాటి గిరిజన బిడ్డలకు న్యాయం చేయాలని ఆలోచన చేయకపోవడం శోచనీయమన్నారు. గిరిజనులకు వారు గుడిసెలు వేసుకున్న చోటే ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండు చేశారు. ఈకార్యక్రమంలో గిరిజనుల నాయకులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీకాంత్, డప్పు కళాకారుల జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, గిరి, శివ, రమణ, చెంగమ్మ పాల్గొన్నారు.

## బి.కొత్తకోట మండల మీట్

### – బి.కొత్తకోట మండల అభివృద్ధి ఎమ్మెల్యేతోనే సాధ్యం
### – ఎంపీపీ లక్ష్మీనరసమ్మ

బి.కొత్తకోట, డిసెంబరు 20, ప్రభాతవార్త:

బి.కొత్తకోట మండలం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సారథ్యంలో ఘనసీయమైన అభివృద్ధి సాధించినట్లు ఎంపీపీ లక్ష్మీ నరసమ్మ కొనియాడారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ మండలంలో బి.కొత్తకోట నగర పంచాయతీతో పాటు మండలంలోని ప్రతి పంచాయతీ అభివృద్ధి పనులతో దూసుకుపోతున్నట్లు చెప్పారు. సింగల్ విండో ఛైర్మన్ తిరుమల అమర్‌నాథ్ మాట్లాడుతూ గత పాలకుల అసమర్థతో బి.కొత్తకోట మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని ఎమ్మెల్యే కొత్తకోట మండలం రూపురేఖలు మార్చారన్నారు. ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారానికి పల్లెబాట జరిపి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించి ప్రజల మనిషిగా గుర్తింపు పొందినట్లు చెప్పారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం అవుతున్నాయన్నారు. అనంతరం మండలంలోని వ్యవసాయం, రెవెన్యూ పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, సిరికల్చర్, హార్టికల్చర్, విద్య, వైద్యం, ఉపాధి హామీ, ఆర్టీసీతో పాటు పలు శాఖల అధికారులు మండలంలో తాము చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా సభ్యులు మండలంలోని పలు పంచాయతీలలో నెలకొన్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని మండల అభివృద్ధి అధికారి శంకరయ్య అధికారులను ఆదేశించారు. సచివాలయ ఉద్యోగులు ప్రతి గ్రామంలో ప్రతి గడపలో సమస్యలు గుర్తించి స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రామచంద్రయ్య, మండల ప్రత్యేక ఆహ్వానితుడు రాము, ట్రైనింగ్ డీఎస్పీ ప్రశాంత్, మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భర్త మృతి

### భార్య పరిస్థితి విషమం

కేవి.పల్లె, డిసెంబరు 20 ప్రభాతవార్తః



మండలంలోని గర్నిమిట్ట పంచాయతీ చింతమాకులపల్లె చెరువుకట్ట వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భర్త మృతిచెందగా భార్య తీవ్రగాయాల పాలైంది. మండలంలోని జిల్లేళ్లమంద పంచాయతీ బసన్నగారిపల్లెకు చెందిన చిన్న సిద్దయ్య, భార్య జయమ్మ పీలేరుకు వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమద్యంలో ఎదురుగా వస్తున్న కారును ఢీకొంది. ఈప్రమాదంలో భర్త చిన్న సిద్దయ్య (62) అక్కడికక్కడే మతిచెందగా భార్య తీవ్రగాయాలపాలైంది. సంఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు 108 వాహనంలో పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు తిరుపతి రూయాసు పత్రికి తరలిం చారు. కేవి.పల్లె పోలీసుల కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లోకేష్ తెలిపారు.

## పాదయాత్ర భక్తులకు అల్పాహారం ఏర్పాటు

పీలేరు, డిసెంబరు 20 ప్రభాతవార్తః



తిరుమలకు వైకుంఠ ఏకాదశికి వెళ్లే పాదయాత్ర భక్తులకు బుధవారం స్థానిక తిరుపతి మార్గంలోని ఐటీఐ ప్రాంగణంలో పీలేరు భక్తులు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఉప్మా, పొంగలి, పెరుగన్నంతో పాటు మిరపబజ్జీ, కాఫీ, టీలు, బిస్కెట్లు, నారింజ పండ్లు పంపిణీ చేశారు. హిందూపురం, బెంగుళూరు చింతామణి, మదనపల్లె ప్రాంతాల నుంచి వచ్చిన 1800 మంది భక్తులు అల్పాహారం తీసుకున్నారు. స్థానిక భక్తులు గత ఐదేళ్లుగా ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందున దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు వారిని అభినందించడంతో పాటు ఫోటోలు కూడా తీసుకుని కతజ్ఞతలు తెలిపారు.

## ప్రైవేటు స్కూలు బస్సు-స్కూటరు ఢీ

### – బ్యాంక్ ఉద్యోగికి తీవ్ర గాయాలు

రామాపురం, డిసెంబరు 20, ప్రభాతవార్త:



కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారి లోని మండలం సుద్దపల్లె రోడ్డు క్రాస్ వద్ద బుధ వారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రైవేటు స్కూలు బస్సును స్కూటరు ఢీకొన్న ఘటనలో స్కూటరిస్టు హరికిరణ్‌రెడ్డికి తీవ్ర గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు కడప పట్టణం ప్రకృతి నగర్‌కు చెందిన హరికిరణ్‌రెడ్డి లక్కిరెడ్డిపల్లె ఎస్‌బీఐలో క్యాషియర్‌గా పని చేస్తున్నాడు. విధులు ముగించుకొని స్కూటరులో కడపకు వెళ్తుండగా సుద్దమల క్రాస్ వద్దకు రాగానే సఉుద్దమల నుంచి రామాపురం వస్తున్న ప్రైవేటు స్కూలు బస్సును స్కూటరు ఢీకొంది. ఈ సంఘటనలో హరికిరణ్‌రెడ్డికి ఎడమ కాలు పూర్తిగా విరిగి తీవ్ర రక్త గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొండారెడ్డి తెలిపారు.

## కలికిరి రైల్వేస్టేషన్ ఎస్‌సీసీ కన్సలేటీవ్ మెంబర్‌గా మహేష్

కలికిరి, డిసెంబరు 20, ప్రభాతవార్త:



కలికిరి రైల్వేస్టేషన్ ఎస్సీసీ కన్సలేటీవవ్ మెంబరుగా మండలంలోని గుట్టపాలెం పంచాయతీ ఎల్లంపల్లెకు చెందిన చింతపర్తి మహేష్‌ను నియమిస్తూ గుంతకల్లు డివిజన్ రైల్వేశాఖాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. చింతపర్తి మహేష్‌బీజేపీలో చురుగ్గా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అదే విధంగా విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాల్లో విస్తృతంగా పర్యటిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో విశ్వహిందూ పరిషత్ గురించి అవగాహన కల్పించి పలు కార్యక్రమాలు చేపట్టారు. అతని సేవా కార్యక్రమాలను గుర్తించిన బీజేపీ అధిష్టానం రైల్వేశాఖలో కన్సలేటీవ్ మెంబరుగా నియమించింది. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కలికిరి మండలంలో రైల్వే సమస్యలతో బాధపడుతున్న వారి సమస్యలను రైల్వేశాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాజంపేట పార్లమెంటు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## విజయోత్సవ సభకు భారీగా తరలిన టీడీపీ నాయకులు



కలికిరి, డిసెంబరు 20, ప్రభాతవార్త:

విజయనగరం జిల్లాలో బుధవారం జరిగిన యువగళం విజయోత్సవ సభకు కలికిరి మండలం నుంచి భారీ సంఖ్యలో తెదేపా నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు. తమ నాయకుడు పీలేరు నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు మహిళా కార్యకర్తలు వెళ్లారు. విజయనగరంలో తమ నాయకుడు కిశోర్‌కుమార్‌తో కలిసి తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుని జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్‌ను, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు విజయోత్సవ సభలో సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, కలికిరి మండలం టీడీపీ అధ్యక్షుడు నిజాముద్దీన్, కంభం వెంకట రమణారెడ్డి, వరుణ్‌కుమార్‌రెడ్డి, కొటాల చెల్లయ్య, దేవేంద్ర, పలువురు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో అంగన్‌వాడీల భిక్షాటన

తంబళ్లపల్లె, డిసెంబరు 20, ప్రభాతవార్త:





తంబళ్లపల్లె మండలంలో తమ న్యాయమైన సమస్యల సాధన కోసం చేస్తున్న అంగన్‌వాడీల నిరసన దీక్ష 9వ రోజుకు చేరుకుంది. బుధవారం ఉదయం అంగన్‌వాడీ సంఘం నాయకురాలు సులోచన, ఉమాదేవి, సరస్వతి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఐసీడీఎస్ కార్యాలయం నుంచి మూకుమ్మడిగా తంబళ్లపల్లె పురవీధుల్లో ప్రభుత్వ నిరంకుశత్వ ధోరణిపై నినాదాలు చేస్తూ ఊరేగింపు చేపట్టారు. అనంతరం క్రాస్‌రోడ్డులో మానవహారం నిర్వహించి అంగన్‌వాడీ కార్యకర్తలు కొంగు చాచి భిక్షాటన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏళ్ల తరబడి చేస్తున్న అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు చేశారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదని హెచ్చరించారు. తమ సమస్యల పరిష్కారంపై తహసీల్దారు శ్రీనివవాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## అమృత్ సరోవర్‌కు మొదటి ప్రాధాన్యత

### – ఏపీవో అంజనప్ప

తంబళ్లపల్లె, డిసెంబరు 20, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలో జరిగే ఉపాధి హామీ పనులలో భాగంగా అమృత్ సరోవర్ పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని ఉపాధి హామీ ఏపీవో అంజనప్ప పిలుపునిచ్చారు. బుధవారం ఏపీడీ మధుబాబు ఆదేశాల మేరకు జరిగిన క్షేత్ర సహాయకుల సమీక్షలో ఆయన మాట్లాడుతూ 2023-24 ఆర్థిక ఏడాదికి చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులకు క్షేత్రస్థాయి సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన గుర్తించాలన్నారు. ఈ పనులు మంజూరు తరువాత ఏప్రిల్ మాసం నుంచి ఉపాధి హామీ పనులు ఊపందుకోవాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి హామీ పనులలో రైతులకు ఉపయోగపడే పండ్ల తోటల పెంపకంతో పాటు సంరక్షణ, పురాతన వ్యవసాయ బావుల పూడికతీతలు, సాగునీటి వనరుల ఆయకట్టు కాలువల మరమ్మతు పనులు, మారుమూల గ్రామాల్లోని ప్రభుత్వ స్థలాల్లో మొక్కల పెంపకం, రైతులు వారు కోరిన పండ్ల మొక్కలు నాటుకోవడం సంరక్షణతో వారి ఆర్థికాభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత మనదే అన్నారు. ఇంజినీరు రామన్న రాబోయే ఆర్థిక ఏడాది ఉపాధి హామీ ప్రణాళికపై ఎఫ్ఏలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీఏలు వెంకటరమణ, నాగార్జున, శేఖరమ్మ, సిబ్బంది, రామచంద్ర, అయేషా, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ముందస్తు జన్మదిన వేడుకలు

నందలూరు, డిసెంబరు 20 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా బుధవారం అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు, వృద్ధులకు పండ్లు, అల్పాహారాన్ని వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీని రోగులకు సుమారు 25 లక్షల వరకు లబ్ది చేకూరే విధంగా, సుమారు 350 రోగాలను ఆరోగ్యశ్రీలో చేర్చి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల పట్ల ఆయనకున్న దాతృత్వాన్ని, గొప్ప మనసుని మరోసారి చాటుకున్న సందర్భంగా ఆయనకు ముందస్తు జన్మదిన శుభాకాక్షలు తెలుపుతూ పండ్లు, అల్పాహార వితరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా మండల కోఆప్షన్ సభ్యులు కలీముల్లాఖాన్, వైసిపి సీనియర్ నాయకులు ఆర్ముగం విశ్వనాథ్, ఎస్‌సిసెల్ ఉమ్మడి జిల్లాల మానటరింగ్ కమిటీ సభ్యులు పెనుబాల నాగసుబ్బయ్య, వైఎస్ఆర్‌సిపి మండల మైనారిటీ నాయకులు మన్సూర్‌అలీఖాన్ చోటా నూర్ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో కాంగ్రెస్‌పార్టీ నాయకులు

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 20 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలోని పలు చర్చిల్లో బుధవారం కాంగ్రెన్ పార్టీకి చెందిన డాక్టర్ తులసి రెడ్డి, గోశాలదేవి, రాజబోయిన శ్రీకాంత్, లీలాశ్రీనివాస్ ఆధ్వర్యంలో ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా రైల్వేకోడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వమత సమ్మేళనంతో భారతీయులు పండుగలను జరుపుకుంటారని, కులమతాలకతీతంగా క్రైస్తవులు ముందస్తు క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని ఆయన పేర్కొన్నారు. దేవాలయాలను సుందరీకరణగా అలంకరించి క్రైస్తవులు క్రిస్మస్ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని అన్నారు.

## ఆరోగ్యశ్రీ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



బ్రహ్మంగారిమఠం, డిసెంబరు 20 ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముడమాల పంచాయతీలో డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా ఆరోగ్యశ్రీ కార్డులను దిగు, మధ్యతరగతి కుటుంబాలకు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ కుటుంబంలో వైద్య సేవల కొరకు రూ.25లక్షల వరకు కార్పోరేట్ ఆసుపత్రిలో ఉచితంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని ముఖ్యమంత్రి ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి పంచాయతీలో వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజలకు మరింత సేవలు చేయాలని వైఎస్సార్ ఆరోగ్యమిత్ర ఏర్పాటు చేసి అలాగే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఎవరైనా లంచం అడిగి 14400కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఈ పథకం ద్వారా 15 నుంచి 19 రకాల చికిత్సలకు వైద్యం కోసం ఆరోగ్యశ్రీని ఉపయోగించుకోవచ్చన్నారు. ఇలాంటి ముఖ్యమంత్రిని గతంలో ఎన్నడూ చూడలేదని రాబోయే 2024లో మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, ముడమాల సర్పంచ్ జయరామిరెడ్డి, ఎంపీటీసీ రామగురివిరెడ్డి, వైసీపీ మండలాధ్యక్షులు రత్నకుమార్, కొండా వెంకటరామిరెడ్డి, మణ్యం శంకర్‌రెడ్డి, అధికారులు, వైద్యాధికారులు వైసీపీ కార్యకర్తలు, ప్రజలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ఎస్సైగా విష్ణువర్ధన్ బాధ్యతలు స్వీకరణ

లక్కిరెడ్డిపల్లె, డిసెంబరు 20, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టరుగా విష్ణువర్ధన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం, తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. పోలీసు సిబ్బంది నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ సంబరాలు

ఓబులవారిపల్లె, డిసెంబరు 20, ప్రభాతవార్త:

రైల్వేకోడూరు నియోజకవర్గం కోడూరు పట్టణం జేబీసీ చర్చ్ నందు సెమీ క్రిస్మస్ సంబరాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. బాలమంచి రాష్ట్ర అధ్యక్షులు పృధ్వీ, ఎంపీఆర్ విభాగం చాన్ బాషా ఆద్వర్యంలో ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి, అన్నమయ్య జిల్లా డీసీసీ అధ్యక్షులు షేక్ అల్లా బకాష్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ లీలా శ్రీనివాస్, కృష్ణారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు చెన్నకేశవ చేతులతో చిన్న పిల్లల చేతులతో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ సమస్త మానవాళికి శాంతి సమాధానం అన్ని మతాలు కలిసి జరుపుకొనే పండగ క్రిస్మస్ రాష్ట్ర ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో సంబరాలు జరుపుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాఫర్‌బాషా, మస్తాన్, డా.దాసరి సుబ్రమణ్యం, సత్యకుమార్ నాయుడు, పియ్యాల ఓబులేసు, కార్తీక్, మహిళలు, పెద్దలు, చిన్నపిల్లలు పాల్గొని సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి

దువ్వూరు, డిసెంబరు 20, ప్రభాతవార్త:



మండల పరిధిలోని 56 అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేస్తున్న సమ్మె బుధవారం 9వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు రూ.25వేలు కనీస వేతనం అమలు చేయా లని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పదవీ విరమణ చేసిన తరువాత రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, సాధారణ సెలువు, మెడికల్ సెలవులు, అంగన్‌వాడీల ద్వారా పంపిణీ చేసే ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా వారు ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు.

## ప్రశాంత పాలనకు టీడీపీని గెలిపించాలి

### భూ కబ్జాలకు కేరాఫ్ వైసీపీ : యువనేత రితేష్ కుమార్‌రెడ్డి

బద్వేలు, డిసెంబరు 20 ప్రభాతవార్త :

ప్రశాంత పాలనకు టీడీపీ గెలిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని టీడీపీ యువనేత రితేష్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నాటికి 14వ రోజుకు చేరుకున్న పాదయాత్ర బద్వేలు మండలంలోని చింతపుత్తాయపల్లె, పంగావాండ్లపల్లి, తొట్టిగారిపల్లె, నందిపల్లె, బాలాయపల్లె దళితవాడ, సిద్దుగారిపల్లె, కొత్తచెరువు, ఎల్లుగారిపల్లెకు చేరుకుంది. ఈ పాదయాత్ర నుద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామగ్రామాన సమస్యలు తాండవిస్తున్నాయని, వైసీపీ పాలనలో దౌర్జన్యం, దాడులు తప్ప అబివద్ది ఎక్కడ అని ఆయన ప్రశ్నించారు. మూడు నెలలు ఓపిక పడితే టీడీపీ అధికారంలోకి వచ్చి ప్రజలు ప్రశాంత పాలన పొందుతారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ గెలుపు తధ్యమన్నారు. టీడీపీ పాలనలో చేపట్టిన అభివృద్ధి , ప్రాజెక్టులు తప్ప వైసీపీలో ఒరింగేందేమి లేదని ప్రజలు కూడా పూర్తి సహనం కోల్పోయారన్నారు. ఒటన్లు నొక్కి అదే అభివృద్ధి అనే భ్రమలో జగన్ ఉన్నారని ప్రజల వద్దకు వస్తే ఆయన అభివృద్ధి ఏపాటిదో అర్థమవుతుందన్నారు. మరొక్కసారి వైసీపీ అధికారం లోకి వస్తే రాష్ట్రం అభివృద్ధిలో పూర్తిగా వెనక్కు వెళ్తుందన్నారు. ఈ సారి ఎన్నికలలో వైసీపీకీ ఓటమి తప్పదన్నారు. ఈ పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి రోశన్న, మున్సిపల్ అధ్యక్షులు వెంగ ళరెడ్డి, బద్వేలు మండల టీడీపీ అధ్యక్షులు రవికుమార్‌రెడ్డి, బిగ్‌బాస్, తెలుగు యువత పార్లీమెంటు ఉపాధ్యక్షులు జహంగీర్‌బాష, తెలుగు మహిళా నియోజకవ ర్గ అధ్యక్షురాలు మాచుపల్లె లక్ష్మిదేవి, తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## యువగళం ముగింపు సభలో జగన్‌రాజు



రాజంపేట అర్బన్, డిసెంబరు 20 ప్రభాతవార్త

యువగళం ముగింపు సభలో తెలుగుదేశంపార్టీ జిల్లా అధ్యక్షులు చమర్తి జగన్‌మోహన్‌రాజు తన వర్గీయులతో కలిసి వెళ్లారు. సభా ప్రాంగణం వద్ద పార్టీ నాయకులతో కలిసి విజయకేతనాన్ని చూపించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయం ఖాయమని జగన్‌రాజు పేర్కొన్నారు. లోకేష్ యువగళం ముగింపు సభకు రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన జన సందోహం చూస్తే రాష్ట్రంలో జగన్ సర్కార్‌కు చరమగీతం పాడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. జిల్లా నుంచి తరలివచ్చిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## వైకుంఠ ఏకాదశి పూజలకు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి ఆహ్వానం

రామాపురం, డిసెంబరు 20, ప్రభాతవార్త:

మండలంలోని కుమ్మరపల్లె గ్రామం కంభరాయిని కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మహావిష్ణువు దేవస్థానం నందు వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఈనెల 22 నుంచి 24 వరకు నిర్వహించే పూజలలో పాల్గొనాలని ఆలయ ధర్మకర్త ముక్కోటి బసిరెడ్డి బండపల్లి కుమ్మరపల్లి గ్రామ ప్రజలు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిని బుధవారం ఆహ్వానించారు. 22వ తేదీన ప్రత్యేక పూజలు, ఉత్తర ద్వారం ద్వారా భక్తులకు శ్రీమహావిష్ణువు దర్శనం, విష్ణు సహస్త్రనామ పారాయణం, విశేష చండీ సప్త పతి సతిహనం, సామూహిక సత్యనారాయణ వ్రతం తదితర హోమాలు, 24న శ్రీదేవి భూదేవి సమేత మహా విష్ణువు కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథరెడ్డి, మాజీ ఎంపీపీ జనార్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ మాసన వెంకట రమణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కోటి బసిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఆంజనేయులు, సింగల్ విండో అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణరెడ్డి, సర్పంచ్‌లు నాగభూషణ్‌రెడ్డి, రఘురామయ్య, ఎంపీటీసీ రేఖం నారాయణ, ఉపసర్పంచ్ మామిళ్ల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు



కడప, డిసెంబరు 20, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు ఈరోజు రాజు పార్క్ రోడ్డులోని శివ శివాని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో విద్యార్థుల సమక్షంలో మేయర్ సురేష్ బాబు కేక్ కట్ చేసి ఆప్యాయంగా విద్యార్థులకు తినిపించారు విద్యార్థులు అందరూ హ్యాపీ బర్త్డే జగన్ మామయ్య అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు వీరభద్ర నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో శివ శివాని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు కేజీల కేకును కట్ చేసి విద్యార్థులకు వైసిపి నాయకులకు అందించారు జన్మదిన వేడుకలలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు జగన్‌కు ముందస్తు శు



భాకాంక్షలు తెలిపారు. నగర మేయర్ సురేష్ బాబు మాట్లాడుతూ చిన్న వయసులోనే ముఖ్యమంత్రి అయిన మన జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక గొప్ప కార్యక్రమాలు చేపడుతున్నారని పేద ప్రజల ఆపద్బాంధవుడుగా విద్య వైద్య రంగాలలో విద్యార్థులకు నాడు నేడు , వసతి దీవెన విద్యా దీవెన అమ్మబడి అనేక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని ఈ రాష్ట్రానికి మళ్లీ జగనన్నే కావాలని పిల్లలు పెద్దలు రాష్ట్ర ప్రజలందరూ కోరుతున్నారని మన ముఖ్యమంత్రి నిండు నూరేళ్ల ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్థిల్లాలని ఆకాంక్షించారు వైసీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు వీరబల్లి నాగేంద్ర రెడ్డి మాట్లాడుతూ జగనన్న జన్మదిన వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషమని ఇలా విద్యార్థుల మధ్య కార్యకర్తల మధ్య చాలా ఆనందంగా ఉందన్నారు 2024 లో జగనన్న ముఖ్యమంత్రి కావాలని ప్రార్థిస్తున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో శివ శివాని ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ మల్రెడ్డి రమణి డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి వైసీపీ నగర అధ్యక్షుడు నారపరెడ్డి సుబ్బారెడ్డి వెళ్లాల రామకృష్ణారెడ్డి ఐస్ క్రీమ్ రవి, మధుసూదన్ రెడ్డి సాంసంగ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని బ్యాంకుల కంటే ఏపీజీబీలో అధిక వడ్డీ చెల్లింపు

### – రీజనల్ మేనేజరు పురుషోత్తంరెడ్డి

పులివెందుల, డిసెంబర్ 20, ప్రభాతవార్త ః

డిపాజిట్‌లపై అన్ని బ్యాంకుల కంటే ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు అధిక వడ్డీ చెల్లిస్తుందని ఆ బ్యాంకు రీజనల్ మేనేజరు పురుషోత్తంరెడ్డి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో మంగళవారం పలు ప్రాంతాలకు వెళ్లి ఏపీజీబీ అందించే అన్ని సౌకర్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగ ధమాకా ఆఫర్ కింద ప్రత్యేక డిపాజిట్ ప్రవేశపెట్టారన్నారు. ఇందులో భాగంగా ప్రగతి కుబేర్‌పై డిపాజిట్‌పై 444 రోజులకు మహిళ సీనియర్ సిటిజన్‌లకు 7.85శాతం, అంగే సీనియర్ సిటిజన్లకు 7.80శాతం చొప్పున వడ్డీ చెల్లిస్తామన్నారు. అన్ని డిపాజిట్లపై త్రైమాసిక, చక్రవడ్డీ పొందే అవకాశం ఉందన్నారు. అదే విధంగా పెట్టుబడి కింద అద్భుతమైన రాబడిని పొందే అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా కూడా డిపాజిట్ చేసుకునే సౌలభ్యం ఉందన్నారు. డ్వాక్రా రుణాలు, విద్య, వాణిజ్య, వ్యాపార, వ్యవసాయ, గృహరుణాలు తదితర వాటికి తమ బ్యాంకు విడిగా రుణాలు అందిస్తుందని తెలిపారు. ఏపీజీబీ ఆధ్వర్యంలో ప్రవేవపెట్టిన మరెన్నో ఆకర్షణీయమైన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డీసీసీ బ్యాంకు జనరల్ మేనేజరు వీరారెడ్డి, శ్రీవారి ఆలయ పర్సన్‌ఇన్‌ఛార్జి మిట్టా శ్రీహరి, బీఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి పుల్లారెడ్డి, ఏపీజీబీ మెయిన్ బ్రాంచి సీనియర్ మేనేజరు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రతలేని చట్టాలతో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

### న్యాయవాదులు ఆందోళన




మదనపల్లెక్రైం, డిసెంబర్ 20 ప్రభాతవార్త :

సామాన్య ప్రజల ఆస్తులకు భద్రతలేని భూహక్కు చట్టాలపై రైతులను ఇబ్బంది పెట్టవద్దని మదన పల్లె బార్ అసోసియేషన్ నాయకులు అన్నారు. బుధవారం మదనపల్లె కోర్టు ప్రాంగణం ఎదుట బెంగుళూరు రోడ్డులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెలుగులోకి తెచ్చిన చీకటి చట్టం ఏపి ల్యానండ్ టైటలింగన్ యాక్ట్ 27న ఆఫ్ 2023ని విమర్శించారు. ఈ యాక్టు కారణంగా పేదవారు ఏమి తెలియని రైతులు నష్టపోయే అవకాశం ఉందని వెంటనే ఈ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ ట్రిబునల్ ఇచ్చిన జడ్జిమెంట్ మీద 15రోజుల లోపు రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేయబోయే ట్రిబునల్‌లోని కేసు దాఖలు చేస్తామన్నారు. ఈ యాక్టు కారణంగా రైతులు ఎప్పుడూ రెవెన్యూ లెక్కలలో సంపూర్ణ నిఘాతనో ఉండాల్సి ఉంటుం దన్నారు. ఇలాంటి నల్లచట్టాన్ని వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనార్థన్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి మనోహర్‌గౌడ్, సీనియర్ న్యాయవాధులు ఏవి.శివకుమార్‌రెడ్డి, ఆనందరెడ్డి, అమరనాథ్‌రెడ్డి, ఫణి, సోమశేఖర్, బాలజ్యోతి, శైలజ, సుజాత, అనురాధాతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్యం పట్ల రైతులకు అవగాహన

### పంజం సుకుమార్‌రెడ్డి

రైల్వేకోడూరు రూరల్, డిసెంబరు 20 ప్రభాతవార్త



రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న పశు యజమానులు అద్దె గర్భం ద్వారా పుంగనూరు దాటి కోడెదూడల జననం పట్ల రైతులు ఎంతో మక్కువతో ఉన్నారని అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని శెట్టిగుంట నందు సరోగసి లేగదూడలు ఎంతో సంపూర్ణ ఆరోగ్యంతో చక్కటి సంతానంగా రైతులకు ఈ దూడలు ఉన్నాయని, వాటిపట్ల రైతులు మరింత చక్కటి పశుసంపదను పెంపొందించుకోవచ్చునని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రీయ గోకుల్‌మిషన్ ఆధ్వర్యంలో చింతలదీవి పశు క్షేత్రంలో తయారు చేసిన 7 రోజులు వయస్సు ఉన్న గణీకృత పుంగనూరు జాతి పిండాన్ని డాక్టర్ ప్రతాప్ రైతులకు చెందిన ఆవులను ఈ జాతి ద్వారా పశువుల అభివృద్ధికి మరెంతో అభివృద్ధి చెందవచ్చునని వారు తెలిపారు. పశువుకు 2500 దానా వస్తుందని, ఖనిజ లవణాలను ఉచితంగా అందజేయడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా పశువుల సంపదను పెంచేందుకు ఈ జాతి ఎంతో ఉపయోగపడుతుందని అందుకు సహకరిస్తున్న పశువుల డాక్టర్ ప్రతాప్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీ పై ఇంటింటి ప్రచారం



బద్వేలు, డిసెంబరు 20 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలోని తొట్టిగారిపల్లెలో బాబు ష్యూటిరి- భవిష్యత్ గ్యారంటీ పై కరపత్రాలను మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ప్రజాప్రితినిధులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి కరపత్రాలు పంపిణీ చేసి, చంద్రబాబుతోనే బవిష్యత్తు అని ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేసేందుకు ప్రతి కార్యకర్త, నాయకులు ముందుకు రావాలన్నారు. బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారంటీలో అనేక సంక్షేమ పథకాలతో పాటు మార్గదర్శకాలు ఉన్నాయని దీని వలన ప్రజలకు ప్రయోజనం చేకూరడమే కాకుండా ఆంధ్రప్రదేశ్‌కు మేలు జరుగుతుందన్నారు. వీరివెంట మున్సిపల్ కౌన్సిలర్లు ధనలక్ష్మి, మిత్తికాయల సునీత, శివమ్మ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు లక్ష్మిదేవి, జిల్లా మైనార్టీ అధ్యక్షురాలు హబీబున్నిసా, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయికి ఎంపికైన సైన్స్ ప్రాజెక్టులు

పుల్లంపేట, డిసెంబరు 20 ప్రభాతవార్త



పుల్లంపేట మండల కేంద్రంలోని ఎస్‌బివిడిసభ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యక్తిగత విభాగం, గ్రూపు విభా గం, ఉపాధ్యాయ విభాగాల్లో విజేతలను ప్రకటించారు. వ్యక్తిగత విభాగంలో ఓం కార్(కొత్తపేట), గ్రూపు విభాగంలో ఆర్.నాని, శివప్రసాద్(కొత్తపేట), ఉపాధ్యాయ విభాగంలో ఇంద్రావతి(కొత్తపేట) ఎంపిక కావడం పట్ల విద్యాశాఖ అధికారి నాగతిరుమలరావు, తహశిల్దారు నరసింహకుమార్‌లు గైడ్ టీచర్‌ను అబినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, కొత్తపేట జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎస్‌బివిడిసభ కరస్పాండెంట్ నూకల శ్రీరాములు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించడం జరిగింది.

## ఘనంగా చిట్వేలి మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలు



చిట్వేలి, డిసెంబరు 20 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా చిట్వేలి పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలల నుంచి పాఠశాలస్థాయిలో ఎంపికైన అత్యుత్తమ సైన్స్, గణితం, సాంఘిక శాస్త్రంకి సంబంధించిన వైజ్ఞానిక ప్రదర్శనలు మండలస్థాయికి రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారులు కోదండనాయుడు, ఈశ్వరయ్యలు వచ్చి ప్రారంభించారు. విద్యార్థులు వివిధ అంశాలకు సంబంధించి, సమాజానికి ఉపయోగపడేలా ప్రదర్శించడం జరిగింది. అలాగే విద్యార్థులు సైన్స్‌కు సంబంధించి రంగోలిలు కూడా వేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ సైన్స్‌కి మానవ జీవితానికి అవినాభావ సంబంధం ఉందని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తమరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి జీవితం నుంచి సైన్స్ దృక్పథాన్ని కలిగి ఉండాలని తెలిపారు. మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన, గ్రూప్ కేటగరిలో పి.లక్ష్మీత్రివేణి, భవానిలు, విద్యార్థి వ్యక్తిగత ప్రదర్శనలో కె.రెడ్డినిత్య, టీచర్ కేటగిరిలో రేణుకాదేవిలు జిల్లాస్థాయి ప్రదర్శనకు ఎంపిక కావడం జరిగింది. మండల స్థాయిలో ఎంపికైన వారు జిల్లాస్థాయిలో ఈనెల 23న రాయచోటిలోని అర్చన కాలేజిలో పాల్గొంటారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాలలో వైజ్ఞానిక రంగోలి ప్రదర్శన చేసిన అత్యుత్తమ విద్యార్థులు నికిత, పూజిత, సాహితీలు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ఎం.హరిణి, బి.ప్రీతిలు ప్రోత్సాహ బహుమతి పొందారు. బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన అటవీ రేంజ్ అధికారి దినేష్, పశు వైద్యశాఖ అధికారులు కెడి వరప్రసాద్, వేదవతి, బహుమతి ప్రధాన దాత జానీ చేతులమీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు పండ్లు పంపిణీ

గాలివీడు, డిసెంబర్ 20(ప్రభాతవార్త):



గత రెండు రోజుల కిందట గాలివీడు మండల కేంద్రం నుండి తిరుమల పాద యాత్రకు బయలుదేరిన శ్రీ వేంకటేశ్వర స్వామి గోవింద మాల భక్తులకు భాకరాపేట సమీపంలో వెళ్తున్న సందర్భంలో మండల వైకాపా కన్వీనర్, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి బుధవారం పండ్లు, ఫలహారాలు అందించారు. కాలినడకన వెళ్లే భక్తులందరూ భక్తిశ్రద్ధ లతో తగిన జాగ్రత్తలను పాటిస్తూ గోవిందుని స్మరిస్తూ ప్రయాణం కొనసాగించాలని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలను సుఖ సంతోషాలతో ఉంచాలని వేడుకన్నారు. వైస్ ఎంపీపీ వెంట వైసీపీ నాయకులు బ్రహ్మానందరెడ్డి, వెలిగల్లు విశ్వనాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క అవకాశమని రాష్ట్రానికి శాపంగా మారిన జగన్

### రాష్ట్ర కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి

### అంగన్వాడిల ఆందోళనకు మద్దతు



రాజంపేట అర్బన్, డిసెంబరు 20 ప్రభాతవార్త

ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరి నేడు రాష్ట్రానికే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శాపంగా మారారని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి విమర్శించారు. బుధవారం రాజంపేటలో జరుగుతున్న అంగన్వాడీల ఆందోళన కార్యక్రమానికి మద్దతు ఇచ్చి ధర్నాలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీలు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు దిగినా సిఎం స్పందించకపోవడం నియంత్రత్వానికి నిదర్శనమన్నారు. కుటుంబాలను, ఇంటిని వదిలి అంగన్వాడీలు రోడ్డెక్కినా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. ఏకపక్ష విధానాలు, సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేకపోవడం, తనను ఎవరు ప్రశ్నించినా ఓర్చుకోలేని గుణం జగన్ సంతోషానికి పరాకాష్ట కాగా ప్రజలకు మాత్రం శాపమైందన్నారు. ఈ శాపమే వచ్చే ఎన్నికల్లో జగన్‌కు గుణపాఠం కావడం ఖాయమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశంపార్టీ నాయకురాలు శ్రీవాణి, కాంగ్రెస్ ఇన్‌ఛార్జి పూల భాస్కర్, డిసిసి అధ్యక్షులు శ్రీరాములు, ఉపాధ్యక్షులు ఎస్‌వి సుబ్బరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బిర్లా పెంచలయ్య, శెట్టిపల్లె సన్నీ తదితరులు పాల్గొన్నారు.

### అంగన్వాడీల బిక్షాటన

ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరికి నిరసనగా అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద నుంచి ర్యాలీగా ప్రధాన రహదారిలో బిక్షాటన చేశారు. ప్రభుత్వ ప్రభుత్వం ఇంత దారుణంగా ప్రవర్తించడం బాధాకరంగా ఉందని, ఏళ్లతరబడి సేవలు అందిస్తున్న సిఎంకు అంగన్వాడీల పట్ల కనికరం లేకుండా పోయిందని సిఐటియు జిల్లా కార్యదర్శి రవికుమార్ మండిపడ్డారు.

## సిఎంను కలిసిన రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రాజంపేట అర్బన్, డిసెంబరు 20 ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా వచ్చే ఎన్నికల్లో టిక్కెట్లపై వైసిపి అధిష్టానం కసరత్తు చేస్తున్న నేపథ్యంలో బుధవారం రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. సిఎంను కలిసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. అంతకుముందు రాష్ట్రంలోని ఎస్‌సి ఎస్‌టి ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కూడా ఎమ్మెల్యే పాల్గొని కొన్ని సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే సిఎం నుంచి పిలుపు వచ్చిన వారందరికి టిక్కెట్ లేదన్న ప్రచారం జరుగుతున్న తరుణంలో రైల్వేకోడూరు ఎమ్మెల్యే కలవడం చర్చణీయాంశమైంది. అయితే ఆ పిలుపు కాదని, నియోజకవర్గ సమస్యలపై రాజధానికి ఎమ్మెల్యే వెళ్లారని, టిక్కెట్ విషయంలో ఎలాంటి అనుమానం లేదని ఆయనతో పాటు వెళ్లిన సన్నిహిత నేతలు పేర్కొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్టు వర్కర్‌లు సమ్మెబాట


### 26 నుంచి విధులకు గైర్హాజరు అవుతామని కమిషనర్‌కు నోటీసు

రాజంపేట అర్బన్, డిసెంబరు 20 ప్రభాతవార్త



అంగన్వాడీల బాటలోనే మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు కూడా నిరవధిక ఆందోళనకు సిద్ధమయ్యారు. ఈనెల 26 నుంచి సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మెలోకి వెళుతున్నట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి చిట్వేలి రవికుమార్ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు బుధవారం రాజంపేట మున్సిపల్ కమిషనర్ ఎం.జనార్దన్‌రెడ్డిని కలిసి నోటీసు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా యూనియన్ పిలుపు మేరకు తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తున్నామని, విధులకు రాలేమని నోటీసులో పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికులందరిని రెగ్యులర్ చేయాలని, కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ వర్తింపజేయాలని డిమాండ్‌లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ ఓబయ్య, పి.సాలమ్మ, ఎం.ప్రసాద్, డి.లక్ష్మీదేవి పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగస్తులకు వెంటనే జీతాలివ్వాలి



గాలివీడు, డిసెంబర్ 20(ప్రభాతవార్త):

సమగ్ర శిక్షలో పనిచేస్తు న్న సీఆర్‌పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, అకౌంట్స్ మె సెంజర్లకు వెంటనేవేతనా లను అందజేయాలని ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపాస్) జిల్లా ఉపాధ్యక్షుడు రామేశ్వర్, రెడ్డయ్యరాజులు పేర్కొన్నారు. వారు బుధవారం సమగ్ర శిక్ష సిబ్బంది తలపెట్టిన సమ్మెకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 4 నెలలుగా సమగ్ర శిక్ష సిబ్బందికి జీతాలు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు. వేతనాలు చెల్లించకపోతే వారి కుటుంబాలు ఎలా జీవిస్తాయన్నారు. అనంతరం వేతనాలు చెల్లించేలా చూడాలని ఎంఈఓలకు వినతిపత్రం అందజేశా రు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, శ్రీనివాసులు, వెంకటరమణ, నరేంద్రనాయక్, సరస్వతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

